

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

1 హన్మకొండ, వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

సోమవారం 01 మే 2023



శ్రమకు తగ్గ వేతనాలు ఇచ్చి రెగ్యులర్ చేయాలి

- జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వం తమకు శ్రమకు తగ్గ వేతనాలు, ఉద్యోగ భద్రత, రెగ్యులరైజ్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మె యథేచ్ఛగా చేపట్టారు. భూపాలపల్లి జేపీఎస్, ఓపిఎస్ కమిటీ ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయం ముందు జేపీఎస్,ఓపిఎస్ కార్యదర్శులు ఆదివారం సైతం సమ్మెను 3వ రోజు కూడా కొనసాగించారు. ఈ సందర్భంగా మాట్లాడారు తాము వత్తిలో పల్లెనిద్రలని, ఓడిఎఫ్ డిక్లరేషన్ కోసం, స్పెషల్ గ్రామ సభల కోసం, పల్లె ప్రగతి కార్యక్రమాల కోసం, స్థానిక సంస్థల ఎలక్షన్ల కోసం, నేషనల్ పంచాయతీ అవార్డు ఎంట్రీ కోసం, కంటి వెలుగు కోసం, కరోనా కట్టడి కోసం, కరోనా వ్యాక్సినేషన్ కోసం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నెన్నో సెలవు దినాలు, ఆదివారాలు, అర్ధరాత్రి వరకు కూడా విధుల్లోకి హాజరయ్యామని చెప్పారు.తమ హక్కులు సాధించుకోవడానికి ఇప్పుడు తమ ఐక్యత చాటే సమయం ఆసన్నమైంది కాబట్టి ఆదివారం సైతం ఆగకుండా, విశ్రాంతి కోరకుండా తాము ఎంచుకున్న నిరవధిక శాంతియుత సమ్మెలో పాల్గొని, తమ ఐక్యత ఛాటీనట్లుగా తెలిపారు. ఇప్పటివరకు చేసింది ఒకటి ఇకనుండి చేసేది ఎన్నో అన్నట్టుగా ఐక్యత చాటి కార్యసాధనలో వెన్నుతిర గకుండా ముందుకు కొనసాగుతామన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ న్యాయమైన డిమాండ్ లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు నరేశ్, రాజు, సమ్మరాజు,క 'ంమారస్వామి, ప్రవిన్, ప్రసాద్,సాయి చరణ్, భాస్కర్, రమేష్, సునీత, సరితా, శివప్రసాద్, వెన్నెల పాల్గొన్నారు.






మూడవ రోజు కొనసాగిన సమ్మె

గణపురం : పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న సమ్మె ఆదివారం నాటికి రెండవ రోజుకు చేరుకుంది. పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా తమను వెట్టి చాకిరి చేయించుకుని నేటికి రెగ్యులరేషన్ చేయకపోవడం విడురమన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించి తమను రెగ్యులరేషన్ చేసి తమ డిమాండ్ పరిష్కరించాలని వారు వేడుకున్నారు. శరత్, పుప్పాల శ్రీకాంత్, ముక్కెర హేమంత్, సాయిని రమేష్, శఫీ, రాజు. అజయ్, నరేష్, రాకేష్, నవీన్, శ్రావణి, దివ్య శ్రీ, సరిత. గౌతమి, తదితరులు పాల్గొన్నారు







ఇబ్బందుల్లో పంచాయతీ సిబ్బంది..!

ఆరు నెలలుగా జీతాలు రాక గోస పడుతున్న పంచాయతీ కార్మికులు - ఫ్రీజింగ్‌లో ఉన్న రాష్ట్ర నిధులు

పంచాయతీ సాధారణ నిధుల కొరత - సిబ్బందికి జీతాలు రాక కుటుంబ పోషణ బారంగా మారిన వైనం

నవతెలంగాణ-ఖానాపురం

పంచాయతీ కార్మికులకు గత ఆరు మాసాలుగా జీతాలు రాక వారి పరిస్థితి వర్ణనాతీతంగా మారింది. దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదన్నట్టుగా సిబ్బంది వ్యవస్థ మారింది.గ్రామ పంచాయతీ నిధులు లేక రాష్ట్ర నిధులు ఫ్రీజింగ్‌లో ఉండడంతో చెక్కులు రాకపోవడంతో పంచాయతీ సిబ్బందికి జీతాలు చెల్లించలేని వైనం నెలకొంది. మండలంలో 20 గ్రామపంచాయతీలలో 72 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ నుంచి మొదలుపెడితే రోడ్లు, మురుగు కాలువలు శుభ్రం చేయడం, మొక్కలకు నీళ్ల పట్టడం, ఇంటి పన్నుల వసూలు ఇలా అనేక పనులను పంచాయతీ కార్మికులు చేస్తున్నారు.గతంలో అరకొర జీతాలు తీసుకొని పనిచేసిన పంచాయతీ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం వచ్చాక పంచాయతీ కార్మికులను గుర్తించి వారికి నెలకు రూ.8,500 జీతాలు పెంచి మల్టీపర్పస్ విధానాన్ని తీసుకొచ్చింది. ఇలా సెలవులు లేకుండా నెలరోజులు పనులు చేస్తే, రోజువారీ వేతనం రూ.283 వస్తుంది. అయితే మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికుల వేతనాలు గత ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయి. భవిష్యత్తులో జీతం పెరిగి ప్రభుత్వం పూర్తిస్థాయి కార్మికులుగా గుర్తిస్తారన్న ఆశతో పనులు చేస్తున్నామని వారు చెబుతున్నారు. అయితే ఆరు నెలలుగా వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ పోషణ, విద్య, వైద్యం భారంగా మారిందని ఆవేదనకు గురవుతున్నారు. మండలంలో పెద్ద గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కొందరికి మాత్రమే సాధారణ నిధులు అందుబాటులో ఉండడంతో పంచాయతీ కార్మికులకు వేతనాలు అందుతున్నాయని, నూతనంగా ఏర్పడిన తండాలకు, చిన్న గ్రామ పంచాయతీల సాధారణ నిధులు కొరత ఉండడంతో, రాష్ట్ర నిధులు ఫ్రీజింగ్‌లో ఉండడంతో సర్పంచ్, కార్యదర్శులు తమ వేతనాల చెక్కులు తీయలేకపోతున్నారని తెలిపారు.మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి గ్రామాలలో కారోబార్లుగా పని చేస్తున్న వారికి ప్రత్యేక హెూదా కల్పించాలని, జీతాలు పెంచాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఆరు నెలలుగా సిబ్బంది వేతనాలు రాకపోతే ఎలా బతకాలని..? దీనికి తోడు ఇటీవల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెకు వెళ్లడంతో మా జీతాలు ఎట్లా..? అనే సందిగ్ధంలో కార్మికులు ఉన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి పెండింగ్‌లో ఉన్న సిబ్బంది వేతనాలు చెల్లించే విధంగా చూడాలని వేడుకుంటున్నారు.



కాసు యాకయ్య, మండల పంచాయతీ కార్మికుల సంఘ అధ్యక్షులు, కొత్తూరు గ్రామపంచాయతీ



గ్రామాలలో రాత్రనకా పగలనకా కష్టపడి పని చేస్తున్నాం. ప్రజలకు, గ్రామ కార్యదర్శికి, సర్పంచికి మధ్య వారధిగా పనిచేస్తూ గ్రామాన్ని పచ్చదనంగా పరిశుభ్రంగా ఉంచుతున్నాం. ప్రభుత్వం మల్టీవర్పస్ విధానాన్ని రద్దుచేసి, కారోబార్లకు ప్రత్యేక హోదా కల్పించాలి. గ్రామాలలో వెట్టి చాకిరీ చేస్తున్న పంచాయతీ సిబ్బందిని ప్రభుత్వం గుర్తించి పనికి తగ్గ వేతనాలు అందించి, పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని. అలాగే జీతాలు నెలనెలా అందించే విధంగా చూడాలి.

ఐలమల్లు, కారోబార్, మంగళవారిపేట



గత ఐదు నెలలుగా జీతాలు రావట్లేదు. పంచాయతీ కార్యదర్శిని, సర్పంచ్‌ని జీతాలు అడిగితే నిధులు లేవు చెక్కులు రావట్లేదని సమాధానం చెబుతున్నారు. జీతాలు రాక కుటుంబ పోషణ భారంగా మారింది.వేరే పనికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. మామీద దయ ఉంచి పెండింగ్లో ఉన్న జీతాలు ఇప్పించమని వేడుకుంటున్నాము.

మే డేను జయప్రదం చేయాలి

సీపీఐ (ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు నలిగంటి రత్నమాల

నవతెలంగాణ-వరంగల్

మేడేను శ్రామిక, ఉద్యోగులంతా జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు నలిగంటి రత్నమాల అన్నారు. వరంగల్ శివానగర్, వంబెకాలనీ, తూర్పు కోటా చింతల్ తదితర ప్రాంత కార్మిక ఉద్యోగ సంఘాల మున్సిపల్ బిల్డింగ్, బీడీ, ఆశ అంగన్వాడీ తదితర కార్మిక కర్శకులందరు తమ హక్కుల సాధన కొరకు ఐక్యంగా ఉద్య మించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు అన్నారు. ఆదివారం ఖిలవారరంగల్ శాఖ సమావేశానికి సీపీఐ (ఎం) ఏరియా కార్యదర్శి పిట్టా మహేందర్ అధ్యక్షత వహించగా ఏరియా బాద్యులు నలిగంటే రత్నమాల పాల్గొని మాట్లాడుతూ కార్మికులు రక్తం చిందించి తమ ప్రాణాలు కోల్పోయి సాధించుకున్న అనేక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని మండిపడ్డారు. రైతుల చట్టాలను సహితం నిర్వీర్యం చేసారని కార్మిక కర్శకులు ఐక్యంగా ఉద్యమించి కార్మికుల హక్కులు కాపాడుకోవడమే అమరులకు నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సుతారి సారం గపాణి, ఎల్లయ్య, భవాని, వేణు తదితరులు పాల్గొన్నారు.



మేడేకు ముస్తాబైన పాలకుర్తి

కార్మిక లోకం విజయవంతం చేయాలి

సీపీఎం మండల కార్యదర్శి సారయ్య

నవతెలంగాణ-పాలకుర్తి

కార్మికుల హక్కులను కాపాడేందుకు నిర్వహించే మేడే కు పాలకుర్తి ముస్తాబయింది. కార్మికులు మేడెను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలో ఎర్ర జెండాలను తోరణాలను ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో గల రాజీవ్ గాంధీ చౌరస్తాను. ఎర్రటి తోరణాలతో అలంకరించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్నలు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని ఆరోపించారు. హక్కుల సాధన కోసం జరుపుకునే మేడే సందర్భంగా సోమవారం భారీ ర్యాలీ నిర్వహిస్తామని సీపీఎం ఆధ్వర్యంలో ఎర్రజెండాలను ఎగురవేస్తామని తెలిపారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు సోమ సత్యం, బానోతు కిషన్ నాయక్, ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్ పాల్గొన్నారు.



మేడే సందర్భంగా నేడు భారీ ప్రదర్శన

నవతెలంగాణ-గార్ల

ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు మండల కేంద్రంలో సీపీఎం, సీఐటీయూల ఆధ్వర్యంలో మేడే సందర్భంగా భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించనున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక మంగపతి రావు భవనం నుండి ఉదయం 8 గంటలకు ప్రారంభం కానున్న ఈ ప్రదర్శన ర్యాలీలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సోమయ్య, సీఐటీయూ జిల్లా, మండల నాయకులు హజరు కానున్ననట్లు తెలిపారు. పట్టణ పురవీధుల గుండా జరగనున్న ఈ ప్రదర్శన ర్యాలీలో సీపీఎం అనుబంధ ప్రజా సంఘాల నాయకులు, సీఐటీయూ అనుబంధ రంగాల కార్మిక సంఘాల నాయకులు, వివిధ రంగాల కార్మికులు అధిక సంఖ్యలో హజరై జయప్రదం చేయాలని కోరారు.



శ్రమజీవుల శక్తిని చాటాలి


సీపీఎం మండల కార్యదర్శి పెరుమాళ్ళ తిలక్ బాబు

నవతెలంగాణ-నెల్లికుదురు

మేడే కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని కార్మికులంతా ఐక్యంగా ఉండి శ్రమజీవుల శక్తిని చాటాలని సీపీఎం మండల కార్యదర్శి పెనుమల్ల తిలక్‌బాబు,సీఐటీయూ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు కార్యదర్శి పెరుబళ్ళ బాబు ఆదివారం గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లికుదురు మండల కార్మిక సోదరీ సోదరులకు మే డే శుభాకాంక్షలు తెలియజేస్తూ నేడు భారతదేశంలో పాలకవర్గాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు కార్మికులు సాధించి పోరాడి రక్త చిందించి సాధించుకున్న హక్కులను హరించే విధంగా ప్రవర్తిస్తూ కార్మికుల శ్రమను దోపిడీ చేసి కార్పోరేట్లకు దారాద్ధతం చేస్తున్నారు. కార్మికులను మరల బానిసలుగా చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతూ కార్మిక వర్గం పై దాడి చేస్తుంది కావున ప్రతి కార్మిక సోదరుడు కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాలంటే ఐక్యంగాఅన్ని గ్రామాలలో ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించి శ్రమజీవుల శక్తిని చాటాలని కోరారు.

ఎర్రపూల వనాన్ని

తలపిస్తున్న సీతంపేట రహదారి



నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రం నుండి సీతంపేట వెళ్లే రహదారి మార్గం ఆహ్లాదకరంగా ఎర్ర పూల వనాన్ని తలపిస్తుంది. మండల కేంద్రం నుండి సీతంపేట వైపు వెళ్తున్న ఆర్అండ్‌బి రోడ్డుకు ఇరువైపులా ఎర్ర పూల వనాన్ని తలపిస్తూ రోడ్డుకు ఇరువైపుల చెట్లకు ఉన్న ఎర్ర పూలు రహదారి వెంబడి వెళ్తున్న వాహనదారులను, పాదచారులను ఆకట్టుకుంటున్నాయి. ఒకవైపు గార్ల పెద్ద చెరువు, మరో వైపు వేసంగి వరి పంటల నడుమ పచ్చని చెట్లకు పూసిన ఎర్రని పూలు చూపరులను విశేషంగా ఆకర్షిస్తూ ఆయకట్టుకుంది.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



శ్రమ నైజం మారిందా ?

ఎరుపు పేరింటే అదరి పడేటోళ్ళు
కార్మికుడు మారాడంటున్నారు
యూనిఫాం విడిచాడంటున్నారు
తెల్ల చొక్కాలో తడిచాడంటున్నారు
రూపంలో మార్పులు చూపుతూ
తన వర్గమే మారాడంటున్నారు
మార్క్సిజం మాసిందంటున్నారు
కష్టజీవులు సంపద పెంచడం తగ్గిందా?
జీతభత్యాల జమలో వాటా ధనం దక్కిందా?
ఉన్నా లేని జనాల
అసమానతలు మాసాయా?
పెట్టుబడి ఫిరంగులు కురంగులయ్యాయా?
ఏది మారింది కనుక
ఎరుపు మెరుపు మాసింది?
పిల్లి ఢీలా పడితే ఎలుక ఎకసెక్కాలాడినట్టు
చట్ట సభల సీట్లతో కొలిచి ఎరుపు
ఘాటేదంటూ
కష్టజీవుల వాటాకు కొర్రీలు పెడితే పెట్టచ్చు
అలా పడినప్పుడు ఉబికే కంటి తడి
తుడిచేదెవరు?
ఎకసెక్కాలకేం ఎన్నైనా ఆడొచ్చు
ఎర్ర జెండా అయి నిలిస్తే నిజం లోతు
కనిపిస్తుంది
జనానికి దాని అవసరం తెలుస్తుంది ...
ఏదీ లేని..
గాలి పడవలు వాటం తప్ప గమ్యం
ఎరుగవుగా?
జీతాల కోతలతో శ్రమ వాటా గుంజేయడం
పనిలేని జీవులు ఆకలి, ఆత్మహత్యల
కాష్టంలో కమిలి కాలి బూడిదవడం
వాళ్ళ వాటా సంపదతో 'కార్పొ'ల ఆస్తులు
పెంచుకోవడం
దాన్ని 'సొంత ఆస్తి' లెక్కలతో చుక్కల్లో
నిలవడం
ఉన్న లేని జనాల వర్గ స్వరూపమేగా
కడుపు కాలిన నాడు వాటాల సమ
పంపకానికి
వీధుల్లో కలబడటం వర్గ పోరాటమేగా
కళ్ళ ముందు కణిక నిప్పులు మండుతుండగా
నిర్వచనాలు మార్చి కళ్ళకు గంతలు
తగిలించుకునే
గాంధారి పాతివ్రత్యపు గొప్పల గప్పాలు
అవసరమా?

-ఉన్నం వెంకటేశ్వర్లు

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం

నవతెలంగాణ- తాడ్వాయి

ఏ ప్రభుత్వ ఉద్యోగానికి లేని ప్రొబేషన్ కాలాన్ని పంచాయతీ కార్యదర్శులకు విధించడం దారుణమని వెంటనే జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు కోర్నిబెల్లి సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వినూత్న రీతిలో నిరవధిగా సమ్మె కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ సెక్రెటరీ కోర్నిబెల్లి సతీష్ మాట్లాడుతూ ఇప్పటికీ రెగ్యులరైజ్ చేయకపోవడంతో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొహిబిషన్ ఎత్తివేసి రెగ్యులరైజ్ చేయకపోవడం మూలంగా అనేకమంది తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామన్నారు. గ్రామంలో ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న వారిని కనీసం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఓపిఎస్ లను జెపిఎస్లుగా



మార్చి 4 సంవత్సరాల కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించి మరణించిన పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పోరాటానికి అన్ని ప్రజా సంఘాలు మద్దతిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ప్రశాంత్, మధు, శ్రావణ్ కుమార్, భాగ్యరాణి, భార్గవ్ మొదలగు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ముగింపు సభకు తరలిన నాయకులు

నవతెలంగాణ-గణపురం

బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్య స్థాపనకు డాక్టర్ విశారదన్ మహారాజ్ చేస్తున్న స్వరాజ పాదయాత్ర ముగింపు సభకు గణపురం మండలం నుండి నాయకులు తరలి వెళ్లారు హైదరాబాదులోని సరూర్నగర్ స్టేడియంలో జరుగుతున్న సమావేశానికి మండల అధ్యక్షుడు కోగిల జితేందర్ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శి కండె రవి, మండల ప్రధాన కుర్రి స్వామి, కోశాధికారి కండెసదయ్య, మండల నాయకులు పొనగంటి సతీష్, గాంధీనగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఇంజపెల్లి



విక్రమ్, పెండెల శివకుమార్, కుర్రి రమేష్, పసుల రవి, మాదంశరత్ బాబు, గుర్రం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



తేనె తీగ దాడి

పలురికి గాయాలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలల కేంద్రంలో ఆదివారం మధ్యాహ్నం తేనె తీగ దాడిలో పలురు గాయలై ప్రభుత్వాసుపత్రిలోచికిత్స పొందుతున్న ఘటన చోటుచేసుకుంది. మహదేవపూర్ మండలల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయం ముందు వాటర్ ట్యాంక్ వద్ద ఒకేసారి గుంపులు గుంపులుగా తేనెటీగలు వచ్చి బాటసార్లపై దాడి చేశాయి. గమనించిన స్థానికులు వెంటనే వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. తేనె తీగ దాటిలో గాయపడిన వారుమేకల ఉమేష్, చందుపిట్టల కిషన్ లాల్, మహ్మద్ మహేష్, ఎండి మజీద్ ఖాన్, బెగడా రాజు ఉన్నారు. అందరూ క్షేమంగా ఉన్నారని డాక్టర్ తెలిపారు.



వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ అభినవ్

నవతెలంగాణ-గణపురం

మండలంలోని వెళ్తుర్లపల్లి క్రాస్ వద్ద ఆదివారం సాయంత్రం ఎస్సై అభినవ్ వాహనాలు తనిఖీ చేశారు. లైసెన్స్ బండి కాగితాలు లేని వాటిపై ఫైన్లు విధించారు . ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు.

పెట్టుబడుదారులకోసం కార్మికుల హక్కుల కాలరాత

చికాగో త్యాగాలతో కార్మిక ఉద్యమం కనీస విలువలను చట్టబద్ధం చేసుకోగలిగింది. ఇట్లాంటి అనేక త్యాగాలతో ప్రపంచ కార్మిక ఉద్యమం తన కాళ్లపై తన నిలబడగలిగి మానవాళి విముక్తి కోసం తన శక్తిని ధారపోస్తు వచ్చింది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఏర్పడ్డ సంక్షోభంతో కార్మిక శక్తి ఒత్తిడి మేరకు ప్రపంచ రాజ్యాలు సంక్షేమాన్ని తమ ప్రాధాన్యతగా ఎంచుకో వాల్సి వచ్చింది. ఫలితంగానే సంక్షేమ రాజ్య భావన బలపడి బలహీనుడికి బతకగలిగే అవకాశం కొద్ది మేరకైనా దక్కగలిగింది. యుఎస్ఎస్ఆర్ పతనం తర్వాత కార్మిక ఉద్యమాన్ని విధ్వంసం చేయగలిగే వాతావరణాన్ని ప్రపంచ పెట్టుబడిదారీ మార్కెట్ శక్తులు రూపొందించుకున్నాయి అంతకుముందే ప్రారంభమైన నూతన ఆర్థిక విధానాలు ఇందుకు దోహదం చేశాయి కూడా.

1977 నుంచి ప్రారంభమైన ఆర్థిక సంస్కరణలు రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ గారడి పాలనలో పెట్టుబడిదారీ విధానం మరింత బలోపేతమై అంతిమంగా పెట్టుబడిని కూడా మింగే కార్పొరేట్ ఆర్థిక వ్యవస్థ దేశంలో పాదుకొల్పబడింది. ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా దేశంలో ఆటవిక నిర్వహణ రాకుండా ఉండేందుకు ఆర్థిక వ్యవస్థను ప్రజాసంక్షేమాన్ని సమన్వయం చేసుకునే అద్భుతమైన కార్మిక చట్టాల రూపకల్పన 1926 నుంచే(ట్రేడ్ యూనియన్‌లో ఏర్పాటు చట్టం) ప్రారంభమైంది. ఇది క్రమక్రమంగా కార్మిక సంక్షేమం విస్తృతి చెందింది.1200 సెక్షన్లతో 44 కార్మిక చట్టాలతో పెట్టుబడిని ప్రభుత్వాన్ని నియంత్రిస్తూ వచ్చింది. కానీ ఈ చట్టాలు ఆశ్రిత పెట్టుబడి లేదా కార్పొరేట్ ఆర్థిక వ్యవస్థకు ప్రతికూలంగా ఉండడంతో కార్పొరేట్ శక్తులు మతసహచర్యాన్ని ఆశ్రయించాయి. తమకు అనుకూలమైన వ్యక్తిని ప్రధానిగా ప్రతిష్ఠింప చేసుకున్నాయి.

ఈ చట్టాలే కార్మికులను సంరక్షించుకున్నాయి వీటి రూపకల్పనలో మహనీయుడు అంబేద్కర్ విశేషమైన కృషి చేశారు. నేటి ప్రధాని మోడీ అదే అంబేద్కర్ కార్మిక ఆలోచనలను వక్రీకరించి తన వారికి దోచిపెట్టడానికి 44 కార్మిక చట్టాలను 29 చట్టాలకు కుదించి 12 చట్టాలను పూర్తిగా రద్దుచేసి నాలుగు కోడ్‌లుగా విభజించారు. అంబేద్కర్ కలల సాధన కోసం, నూతన భారతదేశం కోసమని "రెడ్ టేపిజాన్ని" ఆపుతానని అనడమే కాక శ్రమ యోగి రాష్ట్ర యోగి అనే నూతన పేర్లతో కార్మికులకు పేరు



పెట్టి నయవంచనకు గురి చేశాడు. ఇప్పటికే తన విధానాలతో 8 కోట్ల సంఘటిత కార్మిక శక్తిని 5 కోట్లకు కుదించేసినాడు. దీనితో దేశంలో 50 కోట్లకు అసంఘటిత కార్మికులు పెరిగిపోయినారు. భద్రత లేని కనీస బతుకుదెరువు లేని అసంఘటిత కార్మికులకు ఆరోగ్య భీమా లాంటి ఎరలు వేసి మొత్తం ఆర్థిక వ్యవస్థ ఫలాలను తన ఇద్దరు మిత్రులైన ఆదాని అంబానీలకు కట్టబెడుతున్నాడు. ఈ క్రమంలో మారిన కార్మిక చట్టాల నేపథ్యంలో దేశానికి తీవ్రమైన నష్టాన్ని ఈ పాలకులు కల్పించారు. పనిగంటలను పెంచడంతో కార్మికులకు మరింత ఒత్తిడి పెరిగి పెద్ద ఎత్తున మరణాలు సంభవిస్తున్నాయని కొన్ని దేశాల అనుభవాలు సాటి చెబుతున్నాయి. 2016 ఒక్క సంవత్సరంలోనే 7,60,000 మంది పని గంటల పెంపుదల కారణంతో అసహజంగా మరణించారని 'ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ ' రిపోర్టులు చెబుతున్నాయి. అంతే మేరకు ఈ పని గంటలు ఉపయోగించుకున్న పారిశ్రామిక సంస్థలు కార్పొరేట్ సంస్థలు గా మారిపోయినాయి.


సమ్మె హక్కును ను జీవించే హక్కులో భాగంగా పొందిన కార్మికులు ఈ కొత్త చట్టాలతో కోల్పోతున్నారు.15 రోజుల ముందు ఇచ్చే సమ్మె నోటీసు కాస్త 60 రోజుల ముందుగా మారింది.ఏడుగురితో కూడా యూనియన్ ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని మార్చివేసి దేశ కార్మిక సంఘాల త్యాగాల చరిత్రను 1926 నాటికి తీసుకుపోయారు. యూనియన్ లో 1/3 బయటి వారు ఉండడం వల్ల కార్మికులు యజమానులకు భయపడకుండా అన్యాయం జరిగినప్పుడు నిలదీసే అవకాశం ఉండేది. అది నేడు లేబర్ కోడ్‌ల రూపంలో తొలగించారు., యూనియన్‌కు కంపెనీ ఆర్థిక వ్యవహారాలను పర్యవేక్షించుకునే అవకాశం గతంలో ఉండేది. ఆ కంపెనీ అక్రమ లాభాలు ఎక్కడ బయటపడతాయోనని ఈ పర్యవేక్షణ అవకాశాన్ని తొలగించారు. సమస్యను లేవదీసే హక్కును కూడా కోల్పోయారు. ఈ కొత్త చట్టాలతో మహిళా కార్మికులకు 12 నుంచి 26 వారాల ప్రసూతి సెలవు లాంటి ఒక చిన్న ఎరను వేసి రాత్రి వేళలో కూడా 12 గంటల నుంచి 16 గంటలుగా శ్రమ దోపిడిని పెంచుకుంటున్నారు. పని పరిస్థితులు, రుతుస్రావాలు మొదలగునవి కూడా కంపెనీ ఆలోచన చేతుల్లోకి వెళ్లిపోయాయి. లంచ్ రూమ్ క్యాంటీన్,రెస్ట్ రూమ్, డ్రింకింగ్ వాటర్, ఫీడింగ్ రూములు, ఇలాంటి కనీస సౌకర్యాలను ఈ చట్టాలు తీవ్రమైన ప్రభావితం చేయబోతున్నాయి. యజమాన్యాలు కనీసం కార్మికులను మనుషులుగా గుర్తించే పరిస్థితి కూడా లేకుండా పోయింది.

కార్మికుల తొలగింపుకు గతంలోని మార్గదర్శకాలు మారిపోయాయి. అతి చిన్న కారణమైనా,అసలు కారణాలే లేకుండా కూడా కార్మికులను తొలగించే అవకాశాలు నిరంతరంగా యాజమాన్యాలకు కల్పించాయి. తొలగించబడ్డ కార్మికులు న్యాయస్థానాలకు వెళ్లే అవకాశాన్ని కూడా ఈ కొత్త చట్టాలు అడ్డుకుంటున్నాయి. యజమాని ఆధ్వర్యంలో రూపొందించబడ్డ మధ్య దళారీ వ్యవస్థ చేతుల్లోకి కార్మికుల తొలగింపు నిర్ణయం వెళ్ళబోతుంది. ఇలాంటి అత్యంత దారుణమైన, మానవ పరిణామ క్రమాన్ని వెనక్కి తిప్పిన మోడీ చట్టాలు రాజస్థాన్ లో ప్రయోగాత్మకంగా అమలై అభ్యుదయ పాలనలో ఉన్న తమిళనాడు రాష్ట్రం కూడా ఇటీవల కాలంలో అమలుకు సిద్ధపడ్డది. తెలంగాణ ఇంకా వేగంగా యజమానులకు సహకారం అందించే పద్ధతిలో కార్మికులకు వ్యతిరేకంగా అత్యుత్సాహాన్ని ప్రదర్శించింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల ప్రయోజనం దృష్ట్యా కార్మిక చట్టాలను నిలిపివేయాలి. పౌర సమాజం కార్మికులు సంఘటితోద్యమం చేయడం ద్వారా సమ్మె హక్కును కోల్పోతే బానిసగా మారుతామనే అంబేద్కర్ అభిప్రాయంతో చికాగో పోరాటస్ఫూర్తిని ఎత్తు పట్టి ప్రతిగాధ శక్తులను అడ్డుకుందాం.

- పందుల సైదులు, 9441661192


నవతెలంగాణ






























కొనసాగుతున్న ఐకేపీ వీవోఏల నిరవధిక సమ్మె



నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

జయశంకర్ జిల్లాలో 3900 రూపాయల చాలీచాలని వేతనాలతో బతుకుతున్నామని ప్రభుత్వం నుండి 26వేల వేతనం మంజూరు చేయాలని అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని 10 లక్షల సాధారణ భీమా అందించాలని అర్హులైన విఓఏలను సీసీలుగా పదోన్నతి కల్పించాలని కోరుతూ వివోఏల డిమాండ్లు నెరవేరే వరకు సమ్మె కొనసాగుతుందని జిల్లా నాయకులు చంద్రశేఖర్, సృజన్, అవినాష్, ప్రమీల కోరారు.

కార్మికులకు అన్యాయం చేస్తే సహించేది లేదు.......

ఏపిఆర్ ఆదర్శ వర్కర్స్ యూనియన్

నవతెలంగాణ-మంగపేట :

బిల్ట్ పర్మినెంట్ కార్మికులకు జేఏసీ నాయకులు జీత బత్యాలు పీఎఫ్, గ్రాట్యూటీ విషయంలో అన్యాయం చేయాలని చూస్తే ఊరుకునేదిలేదని ఏపీఆర్ ఆదర్శ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు గులగట్టు విజయరావు, కె.వెంకటాచారిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్సీఎల్టీ తీర్పును పునం పరిశీలించాలని ప్రధానగేటు ముందు ఇటీవల జరిగిన ఒక రోజు నిరసన దీక్షలో కూర్చున్న జేఏసీ నాయకులు మరుసటి రోజు నుండి ఉద్యమ కార్యాచరణ చేస్తామని నమ్మబలికి నేటికీ ఏ కార్యాచరణ చేపట్టలేదన్నారు. కాలయాపన చేస్తూ కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. పిఎఫ్ 17.06.2022 వరకు 16.59 కోట్లు, గ్రా ట్యూటీ 15.52 కోట్లు పెండింగ్ ఉందని చెప్పిన జేఏసీ నాయకులు కార్మికులు అడిగే వరకు ఎందుకు నిజాలు దాస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. జీతాలు, బోనస్, లీవ్ ఎన్ క్యాష్ మెంట్ రిమైనింగ్ సర్వీస్ ఫుల్ అండ్ ఫైనల్ సెటిల్మెంట్ చేయాలని లెటర్ లో చూపించారని జీతాలు ఎంత రావాలని క్లారిటీగా చెప్పడంలేదని ఆరోపించారు. జేఏసీ నాయకులు యాజమాన్యానికి మధ్య జరిగిన ఒప్పందం కార్మికులకు చెప్పాలని కార్మికులను తప్పుదోవ పటిస్తూ మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కార్మికులకు ఎలాంటి అన్యాయం చేసిన ఊరుకునేది లేదని ప్రకటనలో హెచ్చరించారు.









మంత్రిని కలిసిన జెడ్పీ చైర్మన్‌లు

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను పెద్దపల్లి, భూపాలపల్లి జెడ్పీ చైర్మన్‌లు కలిశారు. ఆదివారం హైదరాబాద్‌లో నూతనంగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంబోత్సవం జరిగిన సందర్భంగా ఆ వేడుకలకు హజరైన పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, భూపాలపల్లి జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్‌లు మంత్రి క్యాబిన్‌లో మంత్రి సత్యవతి రాథోడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సచివాలయ ప్రారంబోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ధీగొండ కాంతారావు

నవతెలంగాణ-మంగపేట

రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గంలో మండలంలోని తిమ్మంపేటకు చెందిన ధీగొండ కాంతారావును రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కాంతారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం హైద్రాబాద్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో ఎన్నుకున్నట్లు తెలిపారు. తనపై నమ్మకముతో రాష్ట్ర స్థాయి పదవి ఇచ్చినందుకు రాష్ట్ర బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతానికి అంబేద్కర్ ఆశయాలను కొనసాగించే విధముగా ఉత్సాహంతోపని చేస్తానన్నారు. సంఘం వ్యవస్థాపకులు జె బి రాజు, నూతన రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.ఐలయ్య, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు దన్యవాదములు తెలిపారు.

ఘనంగా వాసవీ మాత జయంతి

నవతెలంగాణ-మంగపేట



వాసవీ మాత జయంతి ఉత్సవాలను మండలంలోని కమలాపురం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆర్యవైశ్యులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపవాస ధీక్షలో ఉన్న మహిళలు అమ్మవారికి తీరొక్క పూలతో అభిషేకాలు నిర్వహించి పండివంటలను నైవేద్యాలను అందించారు. ఆర్యవైశ్యుల ఇలవేల్పుగా ఉన్న వాసవీ మాతకు ప్రతి ఏటా జయంతి ఉత్సవాలు సంఘం నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా ద్యక్షుడు శిద్దంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో అనంతుల కష్ణమూర్తి, శిద్దంశెట్టి కనకారావు, పడమటింటి సత్యనారాయణ, శిద్దంశెట్టి వెంకటేశ్వర్లు, అనంతుల రవి, నేరెల్ల బతకయ్య, శ్రీనివాస్, సత్యం, బచ్చు రామ్మోహన్, శిద్దంశెట్టి ఆనందం, నేరెల్ల నర్సయ్య, గుండా రమేష్, నూనె గుప్తా మహిళలు పాల్గొన్నారు.

గుడాల వారింట్లో..వాసవీ మాత పూజలు

అధితికి మర్యాద పూర్వక సంప్రదాయ సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మెన్, గుడాల కష్ణమూర్తి స్వగృహంలో ఆదివారం ఆర్య వైశ్యుల ఆరాధ్యం శ్రీ వాసవీ మాత జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ శ్రీపతిబాపు పాల్గొనగా శ్రీ వాసవీ అన్నపూర్ణ ఆర్య వైశ్య నిత్యాన్నదాన సత్రం కాళేశ్వరం అధ్యక్షులు గుడాల కష్ణమూర్తి అమ్మ వారి తీర్థ ప్రసాదాలు, కానుకలు అందజేశారు. అనంతరం గుడాల వారింటి విందు..సంప్రదాయ సన్మానం స్వీకరించారు. పూర్వ కాలం నుండి కార్యం ఏదైనా నలుగురిని పిలిచి, అన్నదానం చేయడం గుడాల వారింటి ఆనవాయితీగా వస్తుందని, సంప్రదాయాన్ని అదే విధంగా కొనసాగిస్తుండడం పట్ల మాజీ సర్పంచ్ గుడాల కష్ణమూర్తి ని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్,కాళేశ్వరం దేవస్థాన డైరెక్టర్ కలికోట దేవేందర్,సీనియర్ మండల నాయకులు ఆన్కరి ప్రభాకర్,పోత గట్టయ్య,మైనార్టీ మండల నాయకులు సాజీద్ అలీ,యువజన నాయకులు కొరిశెట్టి పవన్,నాయకులు పోత రమేష్,లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-మహాదేవపూర్



మండల కేంద్రంలో ఆదివారం సరస్వతి విద్యా నిలయం (శిశుమందిర్) 2001-02 ఏడవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. నాటి గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, అన్కారి రవీందర్, కొమురయ్య, పూర్ణ చందర్, సనత్, సుమన్, స్నేహ లత, రఘు వీర్, పార్వతి, స్రవంతి, ప్రణతి, నాగలక్ష్మి, భాగ్య, సునీత, దేవిక, ..పలువురు పూర్వ విద్యార్థులు పాలుగొన్నారు. ముఖ్య అతిధులుగా విద్వాన్ రెడ్డి, ప్రధానోపద్యాయులు జగన్ మోహనా చారి, ఉపాధ్యాయులు సత్యం , శ్రీనివాస్, సదానందం , కష్ణమూర్తి, మొరలి, వెంకటరమణ హాజరయ్యారు.

పోచమ్మ తల్లి గుడి ఆలయ చైర్మన్‌గా సుభాష్

నవతెలంగాణ-గణపురం

మండలంలోని ధర్మ రావు పట గ్రామంలో పోచమ్మ తల్లి గుడి చైర్మన్ గా ఆకుల సుభాష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ధర్మ రావు పేట గ్రామంలో గ్రామస్తులందరూ కలిసి పోచమ్మ గుడి నిర్మాణానికి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులుగా ఆకుల సుభాష్. కమిటీ సభ్యులుగా గంపల వేణు, జిలపరపు సాయిలు, కాటకం స్వామి, బొల్లం రాజమౌళి, దూలం శంకర్. లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పోతుల ఆగమ్మ, ఉపసర్పంచ్ ఆకుల తిరుపతి, గ్రామ పెద్దలు:ఆకుల రవీందర్, సదానందం, శ్రీను, పోతుల విజేందర్ గాజ రమేష్, బెనికి రాజు, కేశట్టి ప్రకాష్,ఎల్లాస్వామి, విష్ణు దామోదర్ కడారి బాబు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సత్యవతి రాథోడ్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ-మహదేవపూర్



రాష్ట్ర సచివాలయ ప్రారంభోత్సవంలో రాష్ట్ర గిరిజన,స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ , భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ అనంతరం మంత్రి సత్యవతి రాథోడ్ కి కేటాయించిన ఛాంబర్ లో పాల్గొన్నారు. అనంతరం ఆమెకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనల మేరకు తెలంగాణ సచివాలయం దేశంలోనే గొప్ప కట్టడంగా రూపు దిద్దుకుందని పేర్కొన్నారు. సచివాలయానికి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరు పెట్టడం హర్షణీమయని వెల్లడించారు. కొత్త సచివాలయ నిర్మాణం కేసీఆర్ ఆలోచన వల్లే సాధ్యమైందని అన్నారు. తెలంగాణ ఖ్యాతిని పెంచేలా సచివాలయ నిర్మాణం జరిగిందని తెలిపారు. సీఎం, మంత్రులు, ఉద్యోగులు ఓకే చోట ఉండేలా సచివాలయం నిర్మించడం గొప్ప విషయమన్న ... కొత్త సచివాలయంతో పరిపాలనలో మరింత వేగం పెరుగుతుందని అన్నారు.

ములుగు లో 100వ మాన్‌కి బాత్


నవతెలంగాణ- ములుగు

ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 100వ మన్ కీ బాత్ కార్యక్రమం ములుగు నియోజకవర్గంలో 110పోలింగ్ బూతులలో ప్రత్యక్షప్రసారం ద్వారా ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ వద్ద పెద్ద స్క్రీన్ ఏర్పాటు చేసి ప్రజలతో కలిసి ఆదివారం వీక్షించారు. ప్రత్యక్ష ప్రసారం తరువాత పెద్ద ఎత్తున టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బిజేపీ జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యే కార్యక్రమమే మన్ కీ బాత్ అని అన్నారు. కరోనా సమయంలో ప్రధాని మోడీ మన్ కి బాత్ ద్వారానే దేశ ప్రజలకు ఎన్నో సూచనలు చేసారని అన్నారు. ఈ 100వ మన్ కి బాత్ కార్యక్రమాన్ని విదేశాలలో కూడా ప్రత్యక్షంగా వీక్షించారాని అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీరా కష్ణవేణి నాయక్,నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం,పోరిక ఉత్తమ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, జిల్లా అధికార ప్రతినిధి దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కష్ణాకర్ రావు, చిన కొండా రెడ్డి, ములుగు మండల బీజేపీ అధ్యక్షులు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.











నిరుద్యోగుల వేదన !

పాలకులు, అధికారుల తీరుతో...



నవతెలంగాణ-వేలేరు

తెలంగాణ గురుకుల విద్యాలయాల రిక్రూట్మెంట్ బోర్డ్ 05 .04 .2023 న 9 రకాల ఉద్యోగ నోటిఫికేషన్ ను విడుదలచేసి 12 .04 .2023 నుండి వన్ టైం రిజిస్ట్రేషన్ (ఓటిఆర్) చేసుకోమని తెలిపింది. నోటిఎ్ కేషన్ షెడ్యుల్ ప్రకటించింది. నోటిఫికేషన్ విడుదలయ్యే నాటికి (05.04.2023 వరకు) వయస్సు సడలింపులు,అర్హతలున్న అభ్యర్థులు ఎంతో ఆశతో వన్ టైం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. కానీ తీరా వివిద నోటిఫికేషన్ల తోపాటు 28.04.2023 నాడు విడుదలైన ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ నోటిఫికేషన్ లో 02.07.1979 నాటికంటే ముందు జన్మించకూడదు. 18 నుండి 44 సంవత్సరాల వయసు మించకూడదు. అలాగే నోటిఫికేషన్ లో పేర్కొనిన విదంగా వయసు సడలింపులు ఉంటాయి. కానీ 05.04.1979 కాకుండా 02 .07.1979 అని నోటిఫికేషన్లలో ఉండటం మూలాన దాదాపు 3 నెలల కాలం వల్ల వేలకొద్దీ అభ్యర్థులు వయసు రీత్యా అర్హత కోల్పోయిన పరిస్థితి. నోటిఫికేషన్ విడుదలయ్యేనాటికి (05.04.2023 వరకు) పేర్కొంటే వీరంతా అర్హత సాధించే వారు. విద్యార్హతలుండీ కూడా వయసు రీత్యా అర్హత కోల్పోయే సరికి నిరాశ నిస్పహల్లో అభ్యర్థులున్నారు. వన్ టైం రిజిస్ట్రేషన్ చేయించి తీరా ఉద్యోగానికి దరఖాస్తు చేసుకుందామంటే ఇంటర్నెట్ సెంటర్ లో వయసు ఎక్సీడ్ అయినట్లు ఆన్లైన్ సెంటర్లలో కంప్యూటర్లు దర్శన మిస్తున్న పరిస్తితి వల్ల చాలామంది నిరుద్యోగులు మనోవేదనకు గురవుతున్న పరిస్థితి దర్శనమిస్తుంది. అలాంటాప్పుడు వన్ టైం రిజిస్ట్రేషన్ ఎందుకు చేసుకోమన్నారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత చాలా కాలం తరువాత ఉపాధ్యాయ నియామకాల నోటిఫికేషన్ విడుదలయింది. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన వెంటనే ప్రభుత్వ నిర్ణయం మేరకు వందలకొద్దీ రూపాయలు వెచ్చించి వన్ టైం రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అన్నిరకాల ప్రభుత్వ ఉద్యోగాలకు ఇదివర్తిస్తుంది అని చెప్పిన ప్రభుత్వం గురుకుల నోటిఫికేషన్కు మళ్ళీ వన్ టైం రిజిస్ట్రేషన్ చేయించుకోమనడం ఎంతవరకు సమంజసం. తీరా రిజిస్ట్రేషన్ చేయించుకున్నతరవాత అప్లై చేద్దామంటే వయసు ఎక్సీడ్ అయినట్లు రావటం. మరి అలాంటపుడు వన్ టైం రిజిస్ట్రేషన్ చేయించుకోమని ఎందుకు చెప్పాలి నిరుద్యోగులతో ఎందుకు పాలకులు, అదికారులు ఆటాలాడుకొని మనోవేధనకు గురిచేయాలని సర్వత్ర చర్చ జరుగుతోంది. తలాతోకా లేని నిర్ణయాలవళ్ళ నిరుద్యోగులు మనోవేధన చెందుతున్నారు. ఇప్పటికయినా పాలకులు అదికారులు చర్యతీసుకొని ఉద్యోగ నోటిఫికేషన్ విడుదలయిన 05.04 .2023 నాటి తేదీ వయస్సుకు వర్తింపచేయాలని ఉద్యోగార్థులు డిమాండ్ చేస్తున్నారు.



ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలో విశ్వబ్రాహ్మణుల సంఘము ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులచే వీరబ్రహ్మేంద్రస్వామి విశిష్టత సందర్శకులకు వివరించారు. అనంతరం అన్నదాన కార్యాక్రామాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణుల సంఘం నాయకులు ఓజల చంద్రాచారి, రాజబాబు, ఉట్ల రమేష్, శ్రావణ్ కుమార్, పోలోజు సత్యనారాయణ పాల్గొన్నారు.

శాయంపేట : మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ భవనంలో ఆదివారం పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాన్ని విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పురోహితులు భటోజు రాజు ఆధ్వర్యంలో గణపతి పూజ, బ్రహ్మంగారి పూజ, హెూమం నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఏడాది అత్యంత భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంఘం మండల అధ్యక్షులు సలేంద్ర రవీంద్రచారి, ప్రధాన కార్యదర్శి వినుకొండ సురేంద్ర చారి, ఉపాధ్యక్షులు రాంగోపాల్, కోశాధికారి చంద్రమౌళి, వీర నర్సయ్య, ఓంకార్ రమేష్, భద్రయ్య, రవీందర్ పాల్గొన్నారు.

నడికూడ: మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం గ్రామ అధ్యక్షులు ఎలకంటి రాజు చారి ఆధ్వర్యంలో ఆదివారం పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహెూత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సర్పంచ్ ఊర రవీందర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి (చందు) పాల్గొని పూజలు చేశారు. విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు కడివెండి నరేందర్ చారి, గౌరవ అధ్యక్షులు బెజ్జంకి వెంకటయ్య చారి, ఉపాధ్యక్షులు బెజ్జంకి రాజేందర్ చారి, ప్రధాన కార్యదర్శి బండ్ల రాజు చారి, కోశాధికారి కడివెండి ప్రశాంత్ చారి, సలహాదారులు బండ్లోజు రమేష్ చారి, బెజ్జంకి మహేందర్ చారి, కృష్ణమూర్తి చారి, తదితరులు పాల్గొన్నారు.



పలు శుభకార్యాలకు హాజరైన కాంగ్రెస్ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క

నవతెలంగాణ- ములుగు

ములుగు కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గంద్రత్ విజయకర్ కూతురు ఎంగేజ్ మెంట్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. హన్మకొండలో ములుగు కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండం రవీందర్ రెడ్డి కూతురి ఎంగేజ్ మెంట్ కార్యక్రమానికి,హన్మకొండ ఎస్ఎస్వి ఫంక్షన్ హాల్ లో సుంకరి పద్మ - నరేందర్ కూతురు సద్విక సారి ఫంక్షన్‌కు కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. వరంగల్ లక్ష్మి కన్వెన్షన్ హాల్ లో హెడ్ కానిస్టేబుల్ సిద్దబోయిన కొమ్మయ్య స్వరూప కూతురి మొదటి పుట్టిన రోజు వేడుకలకు ఎమ్మెల్యే సీతక్క కుటుంబ సమేతంగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టిపిసిసి సభ్యులు మల్లాడి రాం రెడ్డి,ములుగు సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తి రెడ్డి,పల్లె జయపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ నల్లెల ఆనందం,సుంకరి రవి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టిపిసిసి సభ్యులు మల్లాడి రాం రెడ్డి,ములుగు సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తి రెడ్డి, పల్లె జయపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ నల్లెల ఆనందం,సుంకరి రవి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి, తదితరులు ఉన్నారు.

నేరాల నియంత్రణ కోసమే సీసీ కెమెరాలు

నవతెలంగాణ-గణపురం

నేరాల నియంత్రణ కోసమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై అభినవ్ అన్నారు ఆదివారం సీతారాంపురం గ్రామంలో గ్రామస్తులతో కలిసి సిసి కెమెరాలు పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు గ్రామాల్లో సీసీ కెమెరాలు పెట్టడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామంచ భద్రయ్య,



ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ గంధం ఓధాకం, వెంకటేష్, లక్ష్మీనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

అకాల వర్షానికి అపార నష్టం



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం కురిసిన అకాల వర్షానికి అపార నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజుల క్రితం కురిసిన వర్షానికి నేలకొరిగిన వరి పంట ఆదివారం కురిసిన వర్షానికి రైతులు కోలుకోని దెబ్బతీసిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. మండలంలోని సూరారం అంబటిపల్లి, రాపల్లికోట. ఎల్కేశ్వరం బెగుళూరు, బొమ్మపూర్, మహాదేవపూర్. కాలేశ్వరం బ్రాహ్మణపల్లి, అన్నారం సండ్రపల్లి నాగపల్లి, మద్దులపల్లి పలుగుల కుంట్టం గ్రామాల్లో అపార నష్టం జరిగిందని రైతులు తెలిపారు. తమను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. పంట



నష్టంపై వ్యవసాయ శాఖ అధికారి ప్రభావతిని వివరణ కోరగా మండలంలో ఏసంగి పంట నాలుగువేలు ఎకరాలు సాగు చేశారన్నారు. ఈ అకాల వర్షానికి 150 ఎకరాల వరకు ప్రాథమికంగా నష్టం జరిగిందని, ఆదివారం కురిసిన వర్షానికి మరింత నష్టం జరిగే అవకాశం ఉందని అన్నారు. ఏఈఓల ద్వారా రేపటి నుండి సర్వే చేయడం జరుగుతుందని వ్యవసాయశాఖ అధికారి తెలిపారు.



ఘనంగా శ్రీశ్రీ జయంతి వేడుకలు


నవతెలంగాణ -పరకాల


పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మడికొండ శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా శ్రీశ్రీ జయంతి వేడుకలను నిర్వహించారు. శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మడికొండ శ్రీను మాట్లాడుతూ సమాజంలో విప్లవాతకమైన మార్పునకు శ్రీశ్రీ రచనలు ఎంత దోహదపడ్డాయని అన్నారు. నేటి యువ రచయితలు శ్రీ శ్రీ రాసిన రచనలను ఆదర్శంగా తీసుకొని ఎన్నో రచనలు రాస్తూ వారి అడుగుజాడల్లో నడుస్తుండడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు శనిగరపు రజిని- నవీన్ ,నాయకులు నల్లెల అనిల్ ,మార్క రఘుపతి గౌడ్ ,బండి సదానందం గౌడ్, బట్టు రవి, వీరేష్ రావు, బండి శ్రీధర్ ,తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ





7

జనగామ, మహబూబాబాద్, వరంగల్

సోమవారం 01.04.2023

ప్రపంచ కార్మికులారా ఏకంకండి





నవతెలంగాణ-ఖానాపురం

ప్రపంచంలో పని చేస్తున్న కార్మికులందరూ ఏకమై మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఏఐఎఫ్టియూ న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ మోడం మల్లేశం అన్నారు. మండల పరిధిలోని మంగళారపేట గ్రామంలో ఐకెపి సెంటర్, ఫర్టిలైజర్ షాపులలో పని చేయుచున్న 20 మంది హామాలి కార్మికులు ఏఐఎఫ్టియూ న్యూ సంఘంలో చేరిన సందర్భంగా హమాలీ ముఠా పెద్ద మనిషి రవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశములో వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి సర్కార్ సామ్రాజ్యవాదం బహుళ జాతి కంపెనీలకు దాసోహం చేస్తుందని మండిపడ్డారు. ఎన్నో సంవత్సర ములుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చివేసి చట్టం తెచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో మంది కార్మికులు అమరత్వం పొంది సాధించుకున్న కార్మిక వర్గ హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాశి వేస్తుందని అన్నారు. హిందుత్వం పేరుతో దేశంలో మైనార్టీలపై, దళితులపై, ఆదివాసీలపై దాడులు చేస్తూ, హత్యలకు చేసి దేశాన్ని భయాందోళన కు గురిచేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను, రైతు వ్యతిరేక చట్టాలను తూచా తప్పకుండా అమలు చేస్తూ కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందన్నారు.చికాగో అమరవీరుల రక్తంతో ఎనిమిది గంటల పని దినాన్ని కార్మిక వర్గం సాధించుకుందని అన్నారు. మే ఒకటవ తేదీన ప్రపంచ కార్మికులారా ఏకంకండి, పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్ల తప్ప అంటూ నినాదాలు చేస్తూ, మరింత బలమైన పోరాటాలను కొనసాగించాలని, వారి త్యాగాలతో సాధించుకున్న హక్కులను కాపాడుకొనుటకు, కార్మిక కర్షక ఐక్యతతో ముందుకు సాగుతూ మేడే రోజును ఉత్సాహపూరితంగా ఘనంగా జరుపుకొని, కార్మిక వర్గ ఐక్యతను చాటి చెప్పాలని కార్మిక వర్గానికి వారు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ అనుబంధం ఏఐఎఫ్టియు న్యూ మండల అధ్యక్షులు కందుల లింగయ్య, సహాయ కార్యదర్శి కుమార్, కోశాధికారి రమేష్, తెలంగాణ రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ ఈరెల్లి రామచందర్, సంఘంలో చేరిన సభ్యులు, రామకృష్ణ, ఐలు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లి : ప్రపంచ కార్మిక దినోత్సవం అయిన మేడే సందర్భంగా వాడ వాడలా ఎర్రజెండాలు ఎగురవేసి కార్మిక, కర్షక శక్తిని చాటాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. దంతాలపల్లి మండల కేంద్రంలో ఆదివారం జరిగినసిపిఐ,ఏఐటియుసి సమావేశంలో పాల్గొని సుధాకర్‌రెడ్డి మాట్లా డుతూ కార్పొరేట్ శక్తులకు దాసోహమైన కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్‌లుగా విభజించి శ్రమ శక్తిని దోపిడీ చేసే విధానాలకు తెరలేపడం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కారు చౌకగా కట్టుబెట్టే విధానాన్ని ప్రతిఘటించడానికి కార్మిక రంగం ఐక్యం కావాలని పిలుపు నిచ్చారు.

అకాల వర్షాలకు పంట నష్ట పోయిన వరి మొక్కజొన్న మామిడి రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే సహాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, నాయకులు సోమారపు కృష్ణ, సారయ్య, మురళి, జనార్ధన్, వెంకన్న, చంద్రయ్య, సైదులు పాల్గొన్నారు.

అన్నదాతకు అరిగోస... ఎండ రాదు... ధాన్యం ఆరదు

తడి ఆరక మొలకెత్తుతున్న ధాన్యం కుప్పలు

నవతెలంగాణ-చెన్నారావుపేట

అకాల వర్షాలు అన్నదాతను అతలకుతలం చేశాయి మక్కలు, వరి కోతలు చేపట్టి ధాన్యం సెంటర్లోకి చేరిన నాటి నుండి నేటి వరకు కమ్ముకున్న మబ్బులు కురుస్తున్న వర్షాలు రైతులను కలవరపెడుతున్నాయి. ఎండ రాక తడి ఆరక సెంటర్లో కుప్పలు పోసి వరి, మక్క దాన్యం మొలకెత్తడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని 33 గ్రామ పంచాయతీ పరిధిలో 12 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో ఐకెపి, చెన్నారావుపేట పిఎసిఎస్, అమీనాబాద్ పిఎసిఎస్, సింగిల్ విండో ద్వారా కేంద్రాలు ఉన్నాయి ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇంతవరకు తూకం వెయ్యకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వరుసగా కురుస్తున్న అకాల వర్షం ప్రభావంతో ధాన్యం కుప్పలు ఆరబోసే పరిస్థితి లేక ధాన్యం ఎండక కొనుగోలు స్తంభించాయి. దీంతో ఎప్పుడూ పొద్దుపొడుస్తుందో దాన్యం ఎప్పుడూ ఆరబోసేది అంటూ ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలో సెంటర్ల ప్రారంభానికి ముందే మక్కా ,వరి కోతలు చేపట్టి ఆరబోసుకున్న రైతులకు సంబంధించిన సెంటర్లలో నామమత్రంగా కొనుగోలు చేశారు. ఐకెపి తరఫున ఏ సెంటర్లోనూ కొనుగోలు కాలేదు, కొనుగోళ్లకు ప్రధాన అడ్డంకి అకాల వర్షాలు, కమ్ముకస్తున్న మబ్బులే, సెంటర్లో దాన్యం రాశులపై కప్పిన పాల్దిన్ కవర్లు తీయక ధాన్యం ఆరబోసి పరిస్థితి లేక మొలకెత్తుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అన్నదాత పడిన ఆరు కాలం శ్రమ అకాల వర్షాలకు బూడిదలో పోసిన పన్నీరు చందగా మారింది, అకాల వర్షాలు వడగల బీభత్సానికి కోతలకు ముందే వరి పొలాల్లోనే ధాన్యం సగానికి పైగా నేల రాలింది ఉన్న వరి గొలుసులు కోతలు చేపట్టి సెంటర్లో కుప్పలు పోస్తే కొనుగోలు లేక అష్ట కష్టాలు పడ్డాల్సిన పరిస్థితి దాపురించిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఐకెపి పిఎసిఎస్ విండో ధాన్యం కొనుగోలు సెంటర్లలో కొనుగోలు స్తంభించడంతో మండలంలోని అనేక గ్రామాల రైతులు ఎండలు లేక దాన్నివారక ఇబ్బందులు పడుతున్న రైతులు తడిధాన్యం దళారులకు అమ్ముకుంటున్నారు. క్వింటల్‌కు 1600 నుండి 1800 వరకు ధర వెచ్చించి ధాన్యం కొనుగోలు చేస్తున్నారు ప్రభుత్వం ఏర్పాటు చేసి న సెంటర్లలో ధాన్యానికి మద్దతు ధర వేచిస్తున్న ,మద్దతు ధర కోసం చూస్తే ఉన్న ధాన్యం అకాల వర్షం ప్రభావంతో ఊర్చుకుపోయే పరిస్థితులు నెలకొన్నాయని రైతులు వాపోతున్నారు.

భద్రత శూన్యం...

మండలంలో పిఎసిఎస్‌లు, ఐకెపి, సింగిల్ విండోల ధాన్యం కొనుగోలు సెంటర్లో ధాన్యానికి భద్రత లేకుండా పోయింది. రైతులు సెంటర్లో పోసుకున్న వరి మక్కా ధాన్యం కుప్పలు రాసులు వర్షాలకు తడవకుండా పాలిథిన్ కవర్లు ఇవ్వడం లేదంటూ రైతులు వాపోతున్నారు. ఎవరి ధాన్యానికి వారే బాధ్యులను చేయడంతో రాత్రి వేళల్లో ధాన్యం రాశుల వద్ద చలిలో నిద్రించాల్సి వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఊరి చివర మైదాన ప్రాంతాలలో ఏర్పాటు చేయడం వల్ల కొనుగోలు కేంద్రాలలో నిగలేకుండా పోయిందని వర్షాలకు నీరు నిలిచి దాన్యం ముద్ద అవుతుందని ఒక్కొక్క రైతు ఒక్కొక్క విధమైన బాధను వ్యక్తం చేస్తున్నారు.



తేమ ఉన్న ధాన్యం కొనుగోళ్లు చేయాలి : గంగిడ్ల రాజు, రైతు, గ్రామం అక్కల్ చెడ



సెంటర్లో ధాన్యం పోసి 15 రోజులైంది అకాల వర్షాల ప్రభావంతో ధాన్యం కుప్పలపై ఎన్ని కవర్లు కప్పిన తడి తేమ వస్తుంది. ఎండలు లేక ధాన్యం ఆరబోసే పరిస్థితి లేక ధాన్యం కుప్పలపై కవర్లు కూడా తీయలేక పోతున్నాం. ధాన్యం తేమతో ఉన్న సెంటర్లో నిర్వాహకులు కొనుగోలు చేపట్టాలి సెంటర్లో కుప్పలు పోసిన ధాన్యం ఇప్పటికే మొలుకొచ్చింది. ఇంకా నాలుగు రోజులు దాన్యం కవులు ఆరబోసుకుంటూ మరింత గోస బడాల్సిందే.

ఈ గోస రవద్దు : కోరే సులోచన, చెన్నారావుపేట



ఓవైపు వానలు మరోవైపు వడగల్లు ఏం చేసే పరిస్థితి లేదు మక్కలు మొలకొస్తున్నాయి. వరి పంట సగానికి పైగా నేలరాలింది ఉన్న కొద్దో గొప్పో అమ్ముకుందామంటే ఎండ రాదు, తడి ఆరదు తేమతో ఉన్న ధాన్యం కొనక గీపరిస్థితుల్లో ఉన్నాం. ఈ ఏడు యాసింగి ఏవుసం ఆగమైంది. అకాల వర్షాలు నిండముచ్చాయి 15 రోజులుగా సెంటర్ల వద్ద పడి కాపులు పడుతున్న పట్టించుకుంటోల్లే లేరు ఈ గోస ఎవరికి రావద్దు.

బాక్సింగ్, అథ్లెటిక్స్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

బాక్సింగ్, అథ్లెటిక్స్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సీఐ రాఘవేందర్ సూచించారు. మండల కేంద్రంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణా శిబిరాన్ని ఆదివారం సీఐ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. శిక్షణ పొందడం ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యత కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీల అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, గజ్జెల రాజు, నిర్వాహకులు ఈ.రాజు పాల్గొన్నారు.

మా ఇంటి ఓట్లు అమ్మబడవు




నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని పాపయ్యపేటకు చెందిన అల్వాల నవీన్ తన ఇంటి ముందు ఈ ఇంటి ఓట్లు అమ్మబడవు అని బ్యానర్లు కట్టాడు. రాజకీయ నాయకుల ప్రలోభాలకు లోనై ఓట్లను అమ్ముకుంటే అభివృద్ధి పనులు జరగవు అని, ఇలా ప్రచారం చేస్తున్నట్లు ఓ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు నవీన్ తెలిపారు.మాఊరు మరో గంగదేవి పల్లెలా అభివృద్ధి బాటలో ప్రయాణించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

అవినీతి ఎమ్మెల్యేల చిట్ట... బహిర్గతం చేయాలి

నవతెలంగాణ-నర్మెట్ట

దళితబంధు పథకంలో అవినీతి ఎమ్మెల్యేల చిట్ట బహిర్గతం చేసి ఎమ్మెల్యేలను బిఆర్ఎస్ నుండి బహిష్కరించాలని మహాజన సోషలిస్టు పార్టీ నర్మెట్ట మండల ఇంచార్జీ గద్దల కిషోర్ మాదిగా అన్నారు. ఆదివారం నర్మెట్ట మండల కేంద్రంలో స్థానిక బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు మహాజన సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగామహాజన సోషలిస్టు పార్టీ నర్మెట్ట మండల ఇంచార్జీ గద్దల కిషోర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ దళిత బంధు పథకంలో రూ, 2 నుండి 3 లక్షలు లంచం తీసుకున్న ఎమ్మెల్యేల చిట్టాను సీఎం కేసీఆర్ బహిర్గతం చేయాలని, దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను తక్షణమే బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలి. దళిత బంధులో అవినీతి పాల్పడిన ఎమ్మెల్యేల వివరాలను ముఖ్యమంత్రి కార్యాలయం నుండి రాష్ట్ర గవర్నర్ తెప్పించుకోవాలి. దళిత బంధులో ఎమ్మెల్యేలు అవినీతి చేసారని,ఆ చిట్టా తన వద్ద ఉందని ముఖ్యమంత్రి ప్రకటించిన నేపథ్యంలో ఈ కేసును సుమోటోగా హైకోర్టు తీసుకోవాలి. దళిత బంధులో రూ 2 లేదా 3 లక్షలు తీసుకున్న ఎమ్మెల్యేల మీద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, వారిని వచ్చే ఎన్నికల్లో అనర్హులుగా ప్రకటించాలని లేనిపక్షంలో ఉద్యమాల సూర్యుడు మహాజననేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా నాయకులు చుంచు రాజు మాదిగ, కొంపెల్లి అంబేద్కర్ మాదిగ, వడ్లూరి సునిల్ మాదిగ, బాను అన్వేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.







మంత్రి 'ఎర్రబెల్లి'కి అభినందనలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయ ప్రారంభోత్సవంలో భాగంగా ఆదివారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నూతన ఛాంబర్‌లో ఆశీనులయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరూరి రమేష్, డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు తదితరులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి అభినందనలు తెలిపారు.



రైతులకు అండగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు : చైర్మన్ తోట రమేష్

నవతెలంగాణ-మంగపేట

రైతులు రబీ వరి పంట అమ్మకాల్లో ఇబ్బందులు పడకుండా రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రతి గ్రామపంచాయతీలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల దాన్యం కొనుగోలు చేస్తూ ప్రభుత్వ మద్దతు ధర అందిస్తున్నామని చైర్మన్ తోట రమేష్ తెలిపారు. ఆదివారం మండలంలోని కమలాపురంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు పచ్చా శేషగిరిరావు, డైరెక్టర్ శిద్దంశెట్టి లక్ష్మణరావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తమ పంటను సొసైటీ దాన్యం కొనుగోలు కేంద్రానికి తరలించి ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడుకు 2060, సీ గ్రేడుకు 2040 రూపాయలు పొందాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ సింగరబోయిన నర్సయ్య, రైతులు వేమ పద్మరావు, కోరుకొప్పుల రాంబాబు, గడ్డం రమేష్, దూడెల్లి సత్యం, నాగిశెట్టి రాంబాబు, నర్రా సాంబయ్య, పర్వతాల యాదగిరి, తుక్కాని శ్రీనివాస్, సుంకర రఘురామకృష్ణ, శ్రీనివాసరెడ్డి, సెంటర్ ఇన్‌చార్జ్ కాసర్ల చందు, నాగరాజు, కోరె గట్టయ్య, మూత రాజేందర్ పాల్గొన్నారు.

జనగామపై 'పోచంపల్లి' నజర్

- **బీఆర్ఎస్‌లో మారుతున్న సమీకరణలు**

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జనగామ నియోజకవర్గంపై స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. వచ్చే ఎన్నికల్లో జనగామ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా రంగంలోకి దిగే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతుంది. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కావడంతో ఇప్పటికే నియోజకవర్గంలోని జడ్పీటిసిలు, ఎంపిపిలు, ఎంపీటిసీలు, మున్సిపల్ కౌన్సిలర్లతో ప్రత్యక్ష సంబంధాలు ఏర్పాటు చేసుకొని లోపాయికారిగా తన నెట్‌వర్క్‌ను విస్తరింపచేస్తున్నట్లు తెలుస్తుంది. సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిపై వ్యతిరేకత వుండడం, భూకబ్జాల ఆరోపణలుండడంతో ప్రత్యామ్నాయంగా 'పోచంపల్లి' రంగంలోకి దిగుతున్నట్లు రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా పేరున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఇప్పటికే నియోజకవర్గంలో అన్ని మండలాల్లో తన కార్యక్రమాలను విస్తృతం చేశారు. మహిళలు, యువతకు అవసరమైన పలు సేవా కార్యక్రమాలను ప్రారంభించి నేరుగా సంబంధాలు కొనసాగిస్తున్నారు. తరుచూ నియోజకవర్గంలో కూడా పర్యటిస్తుండడంతో వచ్చే ఎన్నికల్లో 'పోచంపల్లి' బిఆర్ఎస్ అభ్యర్థిగా రంగంలోకి వచ్చేది ఖాయమని అటు పార్టీ వర్గాలు, ఇటు ప్రజల్లోనూ చర్చ జరుగుతుంది.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనగామ నియోజకవర్గానికి ప్రత్యేక స్థానముంది. జనగామ సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి





యాదగిరిరెడ్డిపై స్థానికంగా వ్యతిరేకత వుండడం, భూకబ్జా ఆరోపణలుండడంతో వచ్చే ఎన్నికల్లో పార్టీ టికెట్ రావదని పార్టీ వర్గాల్లోనే గతంలో ప్రచారం జరిగింది. ఇదిలావుంటే తాజాగా ఈ నియోజకవర్గం నుండి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి బీఆర్ఎస్ టికెట్‌నాశిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ విషయం ఇప్పటికే పార్టీ వర్గాల్లో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్సీ 'పోచంపల్లి', బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్‌కు అత్యంత సన్నిహితుడు కావడంతో ప్రత్యేకంగా నిధులను మంజూరు చేయిస్తూ నియోజకవర్గంలో తన నెట్‌వర్క్‌ను అన్ని మండలాలకు విస్తరిస్తున్నారు. 'పోచంపల్లి' పరకాల నియోజకవర్గంలోని వరికోలు గ్రామానికి చెందిన వారైనా, రాజకీయంగా వచ్చే ఎన్నికల్లో జనగామ నుండి బరిలోకి దిగడానికి అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇప్పటికే జనగామ కలెక్టరేట్ సమీపంలో కార్యాలయాన్ని ప్రారంభించి తన కార్యక్రమాలను ముమ్మరం చేశారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కావడంతో జడ్పీటిసిలు, ఎంపిపిలు, ఎంపిటీసిలు, కౌన్సిలర్లతో ఆయనకు నేరుగా సంబంధాలుండడం, వారికి ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కరించడంతోపాటు సిఎం రిలీఫ్ ఫండ్‌ను మంజూరు చేయిస్తూ వారికి ఆత్మబంధువుగా మారారు. దీంతో వచ్చే ఎన్నికల్లో జనగామ బిఆర్ఎస్ అభ్యర్థి 'పోచంపల్లి'నే అనే చర్చ పార్టీ వర్గాల్లోనే కాకుండా, ప్రజల్లోనూ వుంది. గతంలో పార్టీ టికెట్‌నాశించిన నర్మెట్ట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి తాజాగా 'పోచంపల్లి'కి మద్దతు పలుకుతుండడం గమనార్హం. నర్మెట్టకు చెందిన మాజీ జడ్పీ చైర్‌పర్సన్ గద్దల పద్మ నర్సింగరావు 'పోచంపల్లి'కి మద్దతుగా నిలుస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతంది.

చురుగ్గా సేవా కార్యక్రమాలు

'పోచంపల్లి' వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తనదైన శైలిలో తన కార్యక్రమాలను ముమ్మరం చేశారు. బచ్చన్నపేట, నర్మెట్ట మండలాల్లో ఇప్పటికే మహిళలకు ఉపాధి కోసం ఉచిత కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాలను ప్రారంభించారు. జనగామ పట్టణంలో యువతీ, యువకుల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసి వారికి శిక్షణనిస్తున్నారు. అంతేకాకుండా అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్‌ను మంజూరు చేసి వారిని ఆదుకోవడంలో 'పోచంపల్లి' కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ క్రమంలో జనగామ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో తన కార్యకలాపాలను విస్తృత పరిచి రానున్న ఎన్నికల నాటికి రంగం సిద్ధం చేసుకోవడంలో ప్రత్యేక దృష్టి సారించినట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. 'ముత్తిరెడ్డి'పై వ్యతిరేకత వున్న నేతలతో సైతం 'పోచంపల్లి' సత్సంబంధాలు ఏర్పాటు చేసుకొని రాబోయే రాజకీయాలకు పునాది వేసుకుంటుండడం గమనార్హం. ఏదేమైనా రాబోయే రోజుల్లో జనగామ నియోజకవర్గ బిఆర్ఎస్‌లో కొత్త సమీకరణలు మరిన్ని ముందుకు వచ్చే అవకాశం లేకపోలేదు.



పచ్చి రొట్టె ఎరువుల వినియోగంతో అధిక లాభాలు : మారి స్వచ్ఛంద సంస్థ

నవతెలంగాణ - శాయంపేట

పచ్చి రొట్టె ఎరువులను వినియోగించడం వల్ల తక్కువ ఖర్చుతో భూమిలో ఎక్కువ పోషకాలను అందించి, పంట దిగుబడి ఎక్కువగా సాధించి అధిక లాభాలు పొందవచ్చని మారి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి షేక్ గౌస్ అన్నారు. మండలంలోని జోగంపల్లి గ్రామంలో ఆదివారం ప్రజ్వల్ సొసైటీ ఆధ్వర్యంలో నేలలో పోషక లోపాలు, పచ్చి రొట్టె ఎరువుల వినియోగం పై ఆయన రైతులకు అవగాహన కల్పించారు. రైతులు తక్కువ ఖర్చుతో పచ్చి రొట్టె ఎరువుల పెంపకం చేపట్టుకొని, నెలలకు ఎక్కువ పోషకాలు అందించవచ్చని అన్నారు. జీలుగ, జనుము, పెసర, అలసందలు, బొబ్బర మొదలగు నవధాన్యాల ద్వారా భూమికి కావలసిన పోషకాలను ఎక్కువ మొత్తంలో అందించవచ్చని అన్నారు. పచ్చి రొట్టెలు తక్కువ సమయంలో ఎక్కువ ఉపయోగపడతాయని, వీటికి త్వరలో భూమిలో నశించి పోయే స్వభావం ఉంటుందన్నారు. పచ్చి రొట్టె ఎరువులను లేత, పూత దశలో భూమిలో కలియ దున్నడం ద్వారా భూమి సారవంతం కావడంతో పాటు అధిక దిగుబడి ఉంటుందని, రసాయనక ఎరువుల వినియోగాన్ని తగ్గించుకొని, నాణ్యమైన దిగుబడులను పెంచుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఏదుల సుభద్ర రమేష్, నవయుగ సొసైటీ డైరెక్టర్ లక్కం మల్లయ్య, బిసిఐ రైతులు గంగయ్య, విజయ్, రఘురాం, మారి సంస్థ ప్రతినిధులు హిమబిందు, తిరుపతి, రైతులు పాల్గొన్నారు.



మిల్లు స్థలంలోనే కార్మికులకు ఇండ్ల స్థలాలు

- **ఇనుముల శ్రీనివాస్**

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఆజాంజాహి మిల్లు మోడిఫైడ్ వాలంటరీ రిటైర్డ్ కార్మికులకు మిల్లు స్థలంలోనే ప్రతి ఒక్కరికీ 200 గజాల చొప్పున నివేశన స్థలాలు ఇవ్వాలని ఆ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఇనుముల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వాలంటరీ రిటైర్డ్ కార్మికుల కోసం మిల్లు స్థలంలోనే ఒక్కొక్కరికీ 200 గజాల స్థలమివ్వాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల ఆకాంక్షల మేరకు, సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ వరంగల్ నగరంలోని మిల్లు గ్రౌండ్‌లో కాకుండా ఎక్కడో 30 కిలోమీటర్ల దూరంలో వున్న మడిపల్లి గ్రామంలో చెట్లు, గుట్టల మధ్య నివేశన స్థలాలు ఇస్తామని అధికారులు చెప్పడం పట్ల తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేశారు. మిల్లు స్థలంలో ఇంటి స్థలాలను కేటాయించాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ప్రతిఘటన పోరాటాలు చేపడుతామన్నారు. మంత్రి కేటీఆర్ వరంగల్ పర్యటనలో ఆయన్ను కలిసి వినతిపత్రాన్ని సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంకాల వీరస్వామి, టి. సుజాత, కె. సందీప్‌కుమార్, పి. రాజు, భిక్షపతి, సందెల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన కానిస్టేబుళ్ల తుది రాతపరీక్ష

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



పోలిస్ కానిస్టేబుళ్ల తుది రాత పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఆదివారం వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు వరంగల్ పోలీసు కమిషనర్ ఎవి రంగనాథ్ తెలిపారు. స్టయిఫండరీ ట్రైనీ కానిస్టేబుళ్ల నియామకంలో భాగంగా అభ్యర్థులకు ఆదివారం తుది పరీక్షను నిర్వహించారు. ఇందుకుగాను వరంగల్, హన్మకొండ ప్రాంతాల్లో 16 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందుకుగాను 12 వేల 29 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లను జారీ చేశారు. 11 వేల 910 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 119 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిర్వహించిన ఈ పరీక్ష రాసేందు కు అభ్యర్థులు ఉదయం 8 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నా రు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద





ఏసిపి, ఇన్స్‌పెక్టర్ స్థాయిలో అధికారులతోపాటు ఇతర పోలీసు అధికారులతో బందోబస్తు నిర్వహించారు. ప్రశాంతంగా పరీక్షను నిర్వహించినందుకు అధికారులకు, సిబ్బందికి పోలీసు కమిషనర్ ఎవి రంగనాథ్ అభినందనలు తెలిపారు.



భరోసా సభను జయప్రదం చేయాలి

- **డిఎస్‌పి మండల అధ్యక్షులు కోగిల అజయ్ కుమార్**

నవతెలంగాణ-గోవిందరావుపేట

బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 7న హైదరాబాద్ లో నిర్వహించే భరోసా సభను జయప్రదం చేయాలని డిఎస్‌పి మండల అధ్యక్షులు కోగిల అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో బీఎస్పీ మండల కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అజయ్‌కుమార్ హాజరై పోస్టర్ ఆవిష్కరణ చేసి మాట్లాడారు. ఈ బహిరంగ సభ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో, బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ జీ కుమారి మాయావతి హాజరవుతున్నారని అన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ,మైనారిటీ,ప్రజాలైన శ్రామికులు, విద్యార్థులు, మేధావులు,యువత ఈ సభకు హాజరుకావాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా జరుగుతున్న ఈ రాజకీయ,ఆర్థిక దోపిడీకి,ప్రధాన సమస్య రాజకీయాలే,ఇంతటి ప్రాధన్యత ఉన్న రాజకీయాల్లో అన్ని వర్గాల ప్రజల ప్రాతినిధ్యం జనాభా దామాషా ప్రకారం అధికార విభజన జరగాలని దేశంలో పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ బీఎస్పీ అన్నారు. తెలంగాణ లో డాక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగే సభకు అందరూ తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోశాధికారి,చిన్నిపసర సెక్టార్ అధ్యక్షులు సంగి శివ, సంగి సందీప్ గ్రామ నాయకులు మాల్యాల ప్రకాష్, కళ్లెపెల్లి భిక్షపతి, బిజిగం శ్రీహరి కొత్తపల్లి గుణశేఖర్ మాదాసు రాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



సామాజిక ఆసుపత్రికి ఫర్నిచర్, ఫ్రిడ్జ్ బహూకరణ

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల సామాజిక ఆరోగ్య కేంద్రంకు హన్మకొండ సిరి పెరల్స్ జూలర్స్ వారి కుమారుడి జన్మదినం సందర్భంగా ఆదివారం మానవత దృక్పథంతో హన్మకొండ సిరి పెరల్స్ అండ్ జ్యులర్స్ చైర్మన్ శానం సత్యం కుటుంబ సభ్యులతో కలిసి రోగుల సౌకర్యార్థం రూ.లక్ష విలువైన ఫర్నిచర్, ఫ్రిడ్జ్ బహూకరించారు. అంతకుముందు ఆస్పత్రిలోనే జన్మదిన వేడుకలు జరిపారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌సీ చిట్యాల సూపరింటెండెంట్ జీడీ తిరుపతి, సిరి పెరల్స్‌అండ్‌జ్యులర్స్ చైర్మన్ సత్యం, జ్యులర్స్ సూపర్ వైజర్ తోట శ్రీకాంత్, రాజేష్, సామాజిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పేదల పక్షాన నిలిచేది కమ్యూనిస్టులే....

- **సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య**

నవతెలంగాణ-భూపాలపల్లి







నిత్యం పేదల పక్షాన నిలిచేది కమ్యూనిస్టులేనని, ప్రజల హక్కులు కాపాడుకునేందుకు అండగా సీపీఐ(ఎం) ఉంటుందని, జిల్లా కేంద్రంలోని ఎర్ర చెరువులో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు అందే వరకు పోరాటం ఆపేది లేదని, కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ సింగరేణి మినీ ఫంక్షన్ హాల్‌లో పార్టీ శిక్షణ తరగతులు జిల్లా కార్యదర్శి బందు సాయిలు అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు జె వెంకటేష్ తో కలిసి నాగయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా మినీ ఫంక్షన్ హాల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) జెండాను పార్టీ సీనియర్ నాయకులు కంపెట రాజయ్య ఆవిష్కరిం చారు. అనంతరం జరిగిన సమావేశానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొలం రాజేందర్ ప్రిన్సిపాల్ వ్యవహరించగా మొదటి క్లాసు జి నాగయ్య బోధించారు. భూమి, భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తికి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిందని, 4000 మంది కమ్యూనిస్టులు అసువులు భాశారని గుర్తు చేశారు. ఫలితంగా నాలుగు వేల గ్రామాలు విముక్తి చెందగా 10 లక్షల ఎకరాలు పంపిణీ చేశారని అన్నారు. ఆ పరిస్థితులలో ఎర్రజెండా ప్రభావం పెరుగుతున్న నేపథ్యాన్ని పసిగట్టిన కాంగ్రెస్ పార్టీ, హైదరాబాదు రాష్ట్రాన్ని పాలిస్తున్న నిజాం ప్రభువును లొంగ తీసుకుంటామని పేరుతో కేంద్ర బలగాలని హైదరాబాదు రాష్ట్రంపై మోహరించి నిజాం ప్రభువుని వారి సైన్యాధ్యక్షుడు అయినా కాశ్మీర్ రజిని నిర్బంధించకుండా వారికి సకల సౌకర్యాలు కల్పించిందన్నారు. హైదరాబాద్ రాష్ట్రానికి మేర్ ఉస్మాన్ అలీ ఖాన్ గవర్నర్ చేసిందని, కమ్యూనిస్టులకు రక్షణ కల్పించాల్సింది పోయి పేద ప్రజల కోసం పోరాడిన కమ్యూనిస్టులపై తీవ్ర నిర్బంధం కొనసాగించి 4000 మందిని పొట్టన పెట్టుకుందని చేదు జ్ఞాపకాన్ని గుర్తు చేశారు. అప్పుడైనా ఇప్పుడైనా శ్రమజీవుల కోసం కష్టపడే వారికే ఫలితం దక్కాలని పోరాడుతుంది తమ పార్టీ అన్నారు. కేంద్రంలో బీజేపీ రెండోసారి అధికారం లోకి వచ్చిన తర్వాత రైతులు, కార్మికులు అన్ని రంగాల ప్రజలపై వాడిని ప్రారంభించిందన్నారు. ప్రతి కుటుంబానికి రూ.15లక్షలు బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని పెద్ద నోట్లు రద్దు చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆస్తులన్నిటిని బడా పెట్టుబడిదారులకు అప్పజెప్పుతున్నార న్నారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మిక ద్రోహిగా మోడీ నిలిచారని అన్నారు. నిత్యవసరాల ధరలు పెంచు కుంటూ పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కులం, మతం పేరుతో ప్రజల పట్ల అనైక్యతను సష్టిస్తున్నారన్నారు. దేశంలో కార్మిక వ్యతిరేక విధానాలు అవలం భిస్తున్న మోడీని గద్దె దించేంతవరకు ప్రజలంతా ఐక్య పోరాటాల సిద్ధం కావాల న్నారు. మోడీ ప్రభు త్వ రంగ సంస్థలను కారు చౌకగా పెట్టుబడు రులకు కట్ట బెడుతుందన్నారు. ఆదానీ, అంబానీ ఆస్తులను జాతీయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవే టుపరం చేస్తూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తున్నాయన్నారు. కార్మిక సమస్యలను పరిష్కరించడం లో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. కార్మిక హక్కులు సీపీఎం ద్వారానే సాధ్యమని అన్నారు. మహిళలకు బాలికలపై జరుగుతున్న అత్యాచారను అరికట్టాలన్నారు. ప్రభుత్వ అమలు చేసే వరకు భవిష్యత్తు లో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పోడు పట్టాలు ఇచ్చేందుకు 2005 అటవి హక్కుల చట్టాన్ని అమలు చేయాల న్నారు. అసంఘటిత రంగం కార్మికులకు పీఎఫ్, ఈఎఫ్ చట్టబద్ధత సౌకర్యం కల్పించాలని అన్నారు. జిల్లా కేంద్రంలోని పాత ఎర్ర చెరువులో గుడిసెలు వేసు కున్న పేదలకు ఇళ్లస్థలాల పట్టాలివ్వాలని, ఇంటి నిర్మాణాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఇచ్చేంతవరకు సమరశీలి పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఇదే ఎన్నికల కాలమని ఏ రాజకీయ పార్టీలు అయితే మన సమస్యల పరిష్కారానికి కషి చేస్తారో డిమాండ్లు నెరవే రుస్తారో అప్పుడే ఓట్లు అడగాలని అయా పార్టీలను నిలదీయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న గుడిసెల పోరాటానికి తమ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులు జె. వెంకటేష్ వర్తమాన పరిస్థితులు ప్రజాసంఘాల నిర్మాణం బోధించారు. అనంతరం జిల్లా కార్యదర్శి బందు సాయిలు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో పేదలకు అండగా సీపీఐ(ఎం) ఉంటుందని, పోడు భూములు పట్టాలు ప్రజల సమస్యలపై మండు టెండలో పాదయాత్ర చేస్తూ సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తూ.. అనేక పోరాటాల ద్వారా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాయని గుర్తు చేశారు. అందుకు నిదర్శనమే సిఆర్ నగర్, కారల్ మార్క్స్ కాలనీ, జవహర్ నగర్ కాలనీవాసులకు ఇండ్ల పట్టాలు ఇప్పించడం అన్నారు. పాత ఎర్ర చెరువు గుడిసెలకు పట్టాలు అందే వరకు నిష్క్రమించేది లేదని అన్నారు. ఈనెల 7న జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరుకానున్నారని అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు చెన్నూరి రమేష్,జిల్లా కమిటీ సభ్యులు వెలిశెట్టి రాజయ్య, గుర్రం దేవేందర్, ఆత్కూరి శ్రీకాంత్ , సకినాల మల్లయ్య, పోలం చిన్న రాజేందర్, పసుల వినయ్‌తోపాటు సుమారు 600మంది సభ్యులు పాల్గొన్నారు.



రాబోయే ఎన్నికల్లో డబల్ ఇంజన్ సర్కారు ఏర్పడడం ఖాయం : బీజేపీ

నవతెలంగాణ - శాయంపేట

రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి అన్నారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో ఆదివారం నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మన్ కీ బాత్ 100 ఎపిసోడ్ కార్యక్రమాన్ని బిజెపి నాయకులు వీక్షించారు. ఈ సందర్భంగా మొగిలి మాట్లాడుతూ ప్రజల మనోభావాలలో ఉన్న విషయాలను సూచనలు, సలహాలుగా స్వీకరించి ప్రజలకు ఉపయోగపరమైన అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నాడని కొనియాడారు. తమ పరిపాలనలో తీసుకుంటున్న కీలక నిర్ణయాలు, అనుసరిస్తున్న పరిపాలన విధానాలను ఎప్పటికప్పుడు దేశ ప్రజల ముందు ఉంచుతూ ప్రభుత్వం ఏ స్థాయిలో పారదర్శకంగా పనిచేస్తుందో ప్రజలకు ప్రత్యక్ష అనుభవాన్ని ఈ కార్యక్రమం ద్వారా కలిగిస్తున్నారని అన్నారు. అతి త్వరలో ఈ కార్యక్రమం ప్రపంచ రికార్డు సాధించబోతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నారారిశెట్టి రామకష్ణ, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు చిట్టిరెడ్డి మల్లారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి, నాయకులు పొన్నం సాంబయ్య, సుధాకర్, స్వరూప, సంజీవరావు, మొగిలి పాల్గొన్నారు..



మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- **మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు పెండెల సంపత్**

నవతెలంగాణ-చిట్యాల

మున్నూరు కాపు సంఘం సభ్యులు మహిళలు అబివృద్ధి చెందాలని మున్నూరు కాపు సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పెండెల సంపత్ అన్నారు. ఆదివారం మండలంలోని జూకల్ గ్రామంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు పెండల సంపత్ పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళ సహకార పరపతి సంఘం సభ్యులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు సంగం అభివృద్ధి పథంలో నడవాలని అన్నారు. అలాగే మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలని, అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జూకల్లు గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులు సూర నరేందర్ పటేల్, మండల అధ్యక్షులు జంబల చంద్రమౌళి పటేల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కోటగుళ్ల గోశాలకు దానా వితరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాల గోమాతలకు పల్లె మమత, రాజు గౌడ్ దంపతుల కుమారుడు గగన్ విహాన్ మొదటి పుట్టినరోజు సందర్భంగా రూ. 6 వేల విలువైన దాణా బస్తాలు, అరటిపండ్లను ఆదివారం అందజేశారు. మొదట ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం గోవులకు పండ్లు అందజేశారు. ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ వారికి ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాలకు దాణా బస్తాలను అందజేసిన మమత రాజు దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.



ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం

నవతెలంగాణ-వెంకటాపురం

స్థానిక పెట్రోల్ బంక్ సమీపంలోని శ్రీ సాయిబాబా ఆలయ అదనపు గదుల నిర్మాణానికి రూ.లక్ష విరాళంగా హైకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి రాజ్యలక్ష్మి దంపతులు ఆదివారం ప్రకటించారు. ఆలయ అభివృద్ధి లో భాగంగా అదనపు గదులు నిర్మాణం, సిమెంట్, స్టీల్,ఇసుక రూపంలో విరాళం ఇస్తున్నట్టు పిట్టా శ్రీనివాస రెడ్డి తెలిపారు.



విశ్వ బ్రాహ్మణులకు భవన నిర్మాణం చేస్తాం

- కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ వరంగల్ 55 వ డివిజన్ భీమారంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో విశ్వ బ్రాహ్మణుల సంఘం భీమారం ఆధ్వర్యంలో సద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 300 వందల ఆరాధన మహోత్సవం కార్యక్రమం ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ 55 వ డివిజన్ పరిధి బీమారంలో స్థానిక ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సహకారంతో విశ్వ బ్రాహ్మణులకు గుడి నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణుల సంఘం గౌరవ అధ్యక్షుడు అధ్యక్షులు చెట్లపల్లి రాజయ్య, జిల్లాఅధ్యక్షుడుచెట్లపల్లిబ్రహ్మచారి,ప్రధాన కార్యదర్శి కమలాకర్, కోశాధికారి రవీంద్ర చారి,ఉపాధ్యక్షుడు రాజగోపాల్,కమిటీ సభ్యులు చెట్లపల్లిరాజు, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



కొప్పులలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ - శాయంపేట

పదో తరగతి చదువుకున్న విద్యార్థులు 20 ఏళ్ల తర్వాత కలుసుకొని ఒకే వేదికపై ఆత్మీయ పలకరింపులు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించుకున్నారు. వివరాల్లోకి వెళితే... మండలంలోని కొప్పుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002 - 03లో పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. నిరుపేద మిత్రులకు కూడా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువా, మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.



ఉల్లాసంగా 'అపూర్వ సమ్మేళనం'

నవతెలంగాణ-రేగొండ


మండలంలోని భారతి ఆశ్రమ పాఠశాలలో 2002 ,2003 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమతో పాటు చదువుకుని అకాల మరణం చెందిన గురువులకు, తోటి మిత్రులకు మొదట శ్రద్ధాంజలి గటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గురువులకు సన్మానం చేశారు. అనంతరం చిన్ననాటి అల్లరి పనులను గుర్తు చేసుకుంటూ మళ్లీ ఇలాంటి రోజులు వస్తే బాగుంటుందని గుర్తు చేసుకుంటూ ఆత్మీయ కబుర్లతో ఆనందంగా గడిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన మిత్రులకు జ్ఞాపికను అందచేసి సన్మానించారు. పిల్లపాపలతో భారతి ఆశ్రమ ప్రాంగణం ఆత్మీయ పలకరింపులతో సందడిగా మారింది.

వాసవి కన్యక పరమేశ్వరి జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-రేగొండ




ఆర్యవైశ్యుల శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి జయంతి ఉత్సవా లను రేగొండ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం హనుమాన్ మాలదారులకు భిక్ష అన్నదానం చేశారు. క్లబ్ అధ్యక్షులు తణుకు రాజయ్య గౌరవ అధ్యక్షులు కటుకం రాజు ప్రధాన కార్యదర్శి చిన్నల సంపత్ కుమార్ జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ ఎర్రం సదాశివ షవర్, ప్రాజెక్టు చైర్మన్ ఎర్రం సదాశివుడు జాయింట్ సెక్రెటరీ తమ్మిశెట్టి రమేష్, ఉపాధ్యక్షులు ఐతా కిషన్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



అనునిత్యం ప్రజాపక్షం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



నేటి నుండి..శ్రీహేమాచల బ్రహ్మోత్సవాలు...

- 5న 'స్వామి అమ్మవార్ల కల్యాణం' 9న 'నాగవెల్లి'
- సోమవారం నుండి పది రోజులు స్వామికి నిత్యపూజలు
- ఏర్పాట్లు పూర్తి చేసిన దేవాదాయ ధర్మదాయశాఖ
- బ్రహ్మోత్సవాలకు భద్రాచలం రుత్వికులు
- పట్ట వస్త్రాలు సమర్పించనున్న మంత్రి సత్యవతి రాథోడ్, ప్రముఖులు

నవతెలంగాణ-మంగపేట

మంగపేట మండలంలోని 'మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనసింహస్వామి ఆదిలక్ష్మీ చెంచులక్ష్మీ అమ్మవార్ల బ్రహ్మోత్సవాలు నేటి(మే 1) నుండి 10 వరకు జరగనున్నాయి. నవనారసింహక్షేత్రాలలో ఒకటైన పురాతన మహిమాన్విత అష్టాభుజ ఉగ్రనరసింహస్వామిగా కొలువై ఉన్న హేమాచల క్షేత్రంలో ఏటా బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి చెందిన అమరవాది మురళీకృష్ణమాచార్యుల బృందం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. దేవాదాయ ధర్మదాయశాఖ కార్యనిర్వాహణాధికారి శ్రవణం సత్యనారాయణ ఆధ్వర్యంలోహేమాచల క్షేత్రం, ఆలయ తిరువీధులలో బ్రహ్మోత్సవ ఉత్సవాలకు సంబంధిత అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దట్టమైన అడవుల నడుమ సుందర సువిశాల ప్రదేశంలో చల్లని కశ్మీరు తలపించే హేమాచలక్షేత్రం మహిమాన్వితమైనదిగా పేరుగాంచింది. హేమాచల కొండపై నుండి నిత్యం ప్రవహించే చింతామణి ధార నీళ్ళతో సకల రోగ నివారణ జరుగుతుందనడానికి ప్రతీతి. హేమాచలంలో కొలువైన ఉగ్రనారసింహుడు, అమ్మవార్లు ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీలతో పాటు క్షేత్ర పాలికులైన హనుమంతుడు పూర్వం నుండే ఇక్కడ కొలువై ఉన్నట్లు చరిత్ర చెబుతోంది. స్వామి వారి నాభి నుండి వచ్చే ద్రవం సేవిస్తే సంతానం లేని వారికి సంతానప్రాప్తి కలుగుతుందని నమ్మకం. దేవాదాయ ధర్మదాయశాఖకు రూ.500 చెల్లించి నాభి చందనం సందర్శకులకు తీర్థంగా ఇస్తున్నారు. సంతానంలేని భక్తులు నాభి చందన కోసం నిత్యం సుదూర ప్రాంతాల నుండి వచ్చి నేటికీ బారులు తీరుతున్నారంటే అతిశయోక్తి కాదు.

ఏర్పాట్లు పూర్తి : ఈవో శ్రవణం సత్యనారాయణ

నేడు(సోమవారం) నుండి పది రోజులు నిర్వహించనున్న శ్రీహేమాచల లక్ష్మీనసింహస్వామి బ్రహ్మోత్సవాలకు దేవాదాయధర్మదాయశాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ కార్యనిర్వహాణాధికారి శ్రవణం సత్యనారాయణ తెలిపారు. బ్రహ్మోత్సవాలకు తెలంగాణలోని ఉమ్మడి పది జిల్లాల నుండే కాకుండా ఆంధ్రప్రదేశ్, చత్తీస్గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలకు చెందిన లక్షలాది మంది సందర్శకులు తరలిరానున్నారని తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో సందర్శకుల రాకను దృష్టిలో పెట్టుకుని గుట్టపై చలువ పందిర్లు, క్యూ లైన్లు, విద్యుత్ దీపాలకరణ, తాగునీటి వసతి, వైద్య సౌకర్యం, నిత్య అన్నదానం, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 5న జరిగే స్వామి అమ్మవార్ల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రి సత్యవతి రాథోడ్, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్, ములుగు ఎమ్మెల్యే సీతక్క, జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య, పీవో అంకిత్ లను ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు తెలిపారు.





బ్రహ్మోత్సవ కార్యక్రమాలు



మే 1న ప్రత్యేక కార్యక్రమాలు, సాయంత్రం 6 గంటలకు 'అంకురార్పణ', 2న ప్రత్యేక కార్యక్రమాలు గరుడాధివాసం, 3న ప్రత్యేక కార్యక్రమాలు, ధ్వజారోహణ, 4న సాయంత్రం 'ఎదుర్కోలు', 5న, మధ్యాహ్నం 12 గంటలకు స్వామి అమ్మవార్ల 'కల్యాణం, 6న రథోత్సవం, 7న వేదాశిర్వచనం 'సదస్యం', 8న సాయంత్రం 6 గంటలకు 'తెప్పోత్సవం' రాత్రి 7 గంటలకు మల్లూరు వాగులో 'దొంగల దోపోత్సవం', 9న చింతామణి వద్ద 'ఛక్రస్నానం, పుష్పయాగం, 10న ఉదయం 10 గంటలకు 'వసంతోత్సవం' మంధ్యాహ్నం 12 గంటల నుండి సాముహిక సత్యనారాయణ వ్రతాలు 'మహాఅన్నదానం' తదితర బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఉంటాయి.

గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : కేజీకేఎస్

నవతెలంగాణ- తాడ్వాయి



ఏజెన్సీలో గీత వృత్తి చేసుకుని బతికే గీతా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కేజీకేఎస్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని ఎల్బాక గ్రామంలో ఈనెల 15న తాడిచెట్టు పై నుండి పడి కాలు, చెయ్యి విరిగి తీవ్ర గాయాల పాలైన మొక్క రాజు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి రవి గౌడ్, ఉపాధ్యక్షుడు తమ్మల్ల సమ్మయ్య గౌడ్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాజు గౌడ్‌కు తక్షణ సహాయం కోసం టాడి కార్పొరేషన్‌కు దరఖాస్తు చేశామన్నారు. గీత వృత్తి ప్రమాదకరంగా మారిందని రోజురోజుకు గీత కార్మికులు పిట్టల్లా రాలి పోతుందటం బాధాకరం అన్నారు. ప్రభుత్వం తక్షణమే గీత వృత్తి చేస్తున్నా గీత కార్మికుల కు అందరికి ప్రమాదాలు జరుగకుండా సేఫ్టీ మోకులు అందించాలని తెలిపారు. గీత వృత్తి చేసుకుంటూ విధి నిర్వహణలో తాడిచెట్టు పైనుండి పడిన గీత కార్మికులకు ఏజెన్సీ, నాన్ ఏజెన్సీ అనే తేడా లేకుండా ప్రమాదం జరిగినప్పుడు తక్షణమే ఎక్స్ గ్రేషియా అందించాలని, టాడి కార్పొరేషన్ నుండి అందించే సహాయాన్ని 15 వేల నుండి 50 వేలు, మృతి చెందిన కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా తో సంబంధం లేకుండా లక్ష రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తమ్మళ్ల సమ్మయ్య గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు గుండెబోయిన శ్రీహరి గౌడ్, గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు బెల్లంకొండ రాజు గౌడ్, మడ్డి నర్సయ్య గౌడ్, గట్టు రాజు గౌడ్, బుర్ర భాస్కర్, వొగలబోయిన సహోదర్ గౌడ్, నరేష్ గౌడ్, మొక్క దుర్గయ్య గౌడ్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి మండల పద్మశాలి నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఎల్కతుర్తి



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం పద్మశాలి నూతన కార్యవర్గం ఎన్నికలో భాగంగా దామర గ్రామంలో ఆదివారం గాజుల సుధాకర్ గ్రామ అధ్యక్షుల ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఎన్నికల పరిశీలకులుగాహనుమకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చందా మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పాసికంటి రాజేంద్ర ప్రసాద్, హనుమకొండ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి గుండేటి సతీష్ హాజరై కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కార్యదర్శిగా వేముల సమ్మయ్య, మండల అధ్యక్షులుగా వేముల రవీందర్(రవితేజ), మండల ప్రధాన కార్యదర్శిగా అల్లి శ్రీహరి, ఉపాధ్యక్షులుగా సుంకన్న పెల్లి రవీందర్, చిదురాల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా దాసరి రాజేందర్, చిదురాల వెంకటేష్ , మండల యువజన సంఘం అధ్యక్షుడు గుండేటి సతీష్, మండల యువజన సంఘం కార్యదర్శిగా స్వర్గం అనిల్ కుమార్‌తోపాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం సంఘం సభ్యత్వ నమోదు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చంద మల్లయ్య మాట్లాడుతూ పద్మశాలీలందరూ సంఘటి తంగా ఉండి సంఘం అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో గంజి శ్రీశైలం, గబ్బటి రమేష్, బేతి కేశవులు, గబ్బేటి రవీందర్, స్వర్గం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి గొప్పగా ఎదిగినప్పుడే ఉపాధ్యాయుడికి సంతోషం

- జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాంనర్సింహచారి

నవతెలంగాణ - హసన్ పర్తి



తాను విద్యా నేర్పిన విద్యార్థి గొప్పగా ఎదిగినప్పుడే ప్రతీ ఉపాధ్యాయుడికి ఎనలేని సంతోషం కలుగుతుందని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాంనర్సింహచారి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1991-92 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ముందుగా రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పూర్వపు ప్రధానోపాధ్యాయులు రామ్‌నరసింహ చార్యులు, పూర్వ ఉపాధ్యాయులు మొదటగా ప్రభుత్వ హైస్కూల్లో ప్రార్థన గీతం ఆలపించారు. మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎర్రగట్టుగుట్టలో ప్రాంతంలోని మిత్ర కన్వెన్షన్ హాల్‌లో సరస్వతీదేవి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. అనంతరం నాటి గురుఎవులను సన్మానించారు. ఉపాధ్యాయులు చిదర రుద్రయ్య, సమ్మిరెడ్డి, లక్ష్మీ కాంతారావు, శ్రీమతి, పద్మావతి, నరేందర్ రెడ్డి, నరసింహమూర్తి, శ్రీధర్ రావు, రహీం, కొమురయ్య, సాంబమూర్తి, ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

న్యాయ పోరాటానికి అండగా ఉంటాం

- ఎన్ఎఫ్ఐ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరు జ్యోతి

నవతెలంగాణ- హన్మకొండ




భారతదేశ ఆడబిడ్డలకు అండగా ఉంటామని వారిపై లైంగిక వేధింపులకు గురిచేసిన భారత రిసలింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి డి మాండ్ చేశారు. ఆదివారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని కాళోజి సెంటర్ లో నిరసన చేపట్టారు. ముఖ్య అతిథిగా నేదునూరి జ్యోతి హానా మాట్లాడుతూ "దేశానికి ఎన్నో పతాకాలు సాధించి వన్నెతెచ్చిన వనితలను భారత రెజ్లింగ్ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ లైంగిక వేధింపులకు గురిచేయడం సిగ్గుచేటని అన్నారు. అతనిని వెంటనే అరెస్టు చేసి చట్ట ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద రెజ్లర్లు చేస్తున్న న్యాయ పోరాటానికి సంఘీభావంగా దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్న కేంద్ర ప్రభు త్వానికి చీమకుట్టినట్టైనా లేదని అన్నారు. వెంటనే స్పందించి భూషణ్ శరన్ సింగ్‌ను కఠినంగా శిక్షించాలని, ఆయన వెంటనే అధ్యక్షునిగా రాజీనామా చేసి రెజ్లర్‌లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు కోరపల్లి జ్యోతి, కొట్టేపక రవి, పూర్ణ చందర్, యాస్మీన్, మౌనిక సంధ్య, కనకలక్ష్మి ప్రమీల, రాజేశ్వరి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాల్లి

- ఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ


నవతెలంగాణ- కోల్‌బెల్ట్



కార్మికుల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని తిప్పి కొట్టాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ అన్నారు. ఆదివారం జయశంకర్ జిల్లా కేంద్రంలో కార్మికులతో కలిసి మేడే వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నదని దుయ్యబట్టారు. కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలు నాలుగు కోడ్‌లుగా కుదించి కార్మికులకు తీరని ద్రోహం తలపెట్టిందని మండిపడ్డారు. పనిగంటలను 8 గంటల నుండి 12 గంటలకు పెంచుతూ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నదని, పని భద్రత లేకుండా చట్టాలు చేస్తూ కార్మికుల ఉసురు పోసుకుంటున్నదని, కార్మిక లోకం ఏకమై సోమవారం జరిగే 137 వ మే డే ఉత్సవాల సందర్భంగా కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్షులు సిహెచ్. నర్సింగం, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు రాయిశెట్టి సమ్మయ్య, రాజన్న, పులి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ధర్నా...

నవతెలంగాణ-మహాదేవపూర్



మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పి నాయకుల ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు దళిత బంధు విషయంలో అవకతవకలపైధర్నా చేపట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరుపై, దళితబంధు ఎంపికపై ఎమ్మెల్యేలు జోక్యం చేసుకొని ఒకో లబ్దిదారుని దగ్గర రూ.3లక్షలు వసూలు చేశారని స్వయాన కెసిఆర్ పేర్కొనడం సిగ్గుమాలిన చర్యని మండిపడ్డారు. అవినీతికి పాటుపడిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుంటే ఉద్యమాన్ని తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బెల్లంపల్లి సురేష్, ఎంఎస్పీ మండల కన్వీనర్ జిల్లాల నాగరాజు. ఎంఎస్పి నాయకులు దుర్గయ్య. పత్తి మల్లేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు మంత్రి రవితేజ. మహదేవ్పూర్ టౌన్ ప్రెసిడెంట్ చింతకుంట్ల కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు అంబాల వెంకటేష్. సకినారపు రాజు, లింగాల నిఖిల్, కొయ్యల శ్రీను చెన్నూరు తదితరులు పాల్గొన్నారు.



డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి టిఎల్ రవి

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ప్రకటించిన 81,000 పై చిలుకు ఉద్యోగ ఖాళీలలో భాగంగా 12 వేల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికిని వాటి భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వకపోవడం చాలా బాధాకరమైన విషయమని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి టిఎల్ రవి అన్నారు. ఆదివారం కోకిల శివ కేశవ అధ్యక్షతనా జరిగిన ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రవి మాట్లాడారు. టెట్ నిర్వహించి సంవత్సరం కావస్తున్నప్పటికి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కాలం వెల్లదీస్తూ విద్యార్థుల, ఉపాధ్యాయ నిరుద్యోగ అభ్యర్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారన్నారు. ఇప్పుడు ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులకు ముడిపెట్టి కోర్టు కేసుల పేరుతో కాలయాపన చేస్తుందని అన్నారు. ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులతో సంబంధం లేకుండా ఆర్థిక శాఖ ఆమోదానికి పంపిన 12000 పోస్టులను వెంటనే ఆర్థిక శాఖ ఆమోదాన్ని ఇచ్చి డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బాలు, బైరేష్ ,సాయి కిరణ్, రవి తేజ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి జిల్లా కలెక్టర్, ఎస్పీ సన్మానం

నవతెలంగాణ - ములుగు



తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను పెంచే విధంగా అత్యద్భుతంగా నిర్మించిన నూతన సచివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య, ఎస్పీ గౌస్ ఆలం పాల్గొన్నారు. ఆదివారం హైదరాబాదులో నూతన సచివాలయం ప్రారంభోత్సవ సందర్భంగా మూడవ ఫ్లోర్‌లో మహిళ, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఆమె ఛాంబర్ లో బాధ్యతలు తీసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య, ఎస్పీ గౌస్ ఆలం మంత్రి సత్యవతి రాథోడ్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రులకు జడ్పీ చైర్మన్ శుభాకాంక్షలు

నవతెలంగాణ- ములుగు



రాష్ట్ర రాజధానిలో ముఖ్యమంత్రి కేసిఆర్ చేతుల మీదుగా ప్రారంభమైన నూతన సచివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ఆదివారం హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన నూతన సచివాలయంలో ఆయా మంత్రులకు ఏర్పాటుచేసిన వారి వారి చాంబర్ లో తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన అభివృద్ధి మంత్రి సత్యవతి రాథోడ్ , పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ లకు పుష్ప గుచ్ఛం అందగజేసి శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ అర్బన్ జడ్పీ చైర్మన్ సుధీర్ బాబు, జనగామ జడ్పీ చైర్మన్ పాగాలా సంపత్ పాల్గొన్నారు.

సింగరేణిలో రాజకీయ జోక్యానికి స్వస్తి బీఎంఎస్ తోనే సాధ్యం : లక్ష్మారెడ్డి

నవతెలంగాణ- కోల్‌బెల్ట్



సింగరేణిలో రాజకీయ జోక్యంకు స్వస్తి పలకడం బీఎంఎస్‌తోనే సాధ్య మని బిబీఎంఎస్ జాతీయ బొగ్గు గనుల ఇన్‌చార్జి కొత్త కాపు లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం గోదావరిఖనిలో బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ అధ్యక్షతన జరిగిన వర్కింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. భూపాలపల్లి ఏరియా బ్రాంచ్ ఉపాధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ నేతృత్వంలో ముఖ్య నాయకులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సింగరేణి యాజమాన్య నిర్లక్షం వల్ల, కేసీఆర్ ప్రభుత్వం తీరుతో రాష్ట్ర పవర్ యుటిలిటీస్ నుండి సింగరేణి బొగ్గు, విద్యుత్ బకాయిలు సుమారు రూ.25,000 వేల కోట్లు పేరుకుపోయాయని మండిపడ్డారు. తెలంగాణ వస్తే సింగరేణి లో 45 నూతన బొగ్గు గనులు వస్తాయి అన్న కేసీఆర్ నేడు నడుస్తున్న బొగ్గు గనుల్లో ప్రవేటు వాళ్ళు బొగ్గు ఉత్పత్తి చేయటానికి అనుమతి ఇచ్చి కార్మికుల పిల్లకుచ నూతన ఉద్యోగాలకు గండి కొడుతున్నారన్నారు. నేడు బొగ్గు బ్లాకులను వేలం ద్వారా పొందకుండా అడ్డుపడుతున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని కార్మిక వర్గం ఎక్కడికక్కడ నిలదీయలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి యాజమాన్యం బొగ్గు బ్లాక్ కుల టెండర్లలో పాల్గొనటానికి 5 లక్షలకు ఒక్కటి చొప్పున 5 టెండర్ ఫాములు 25 లక్షలు పెట్టి కొని... ఒరిస్సాలో టెండర్లలో, తెలంగాణ లోని బొగ్గు బ్లాకుల టెండరులో పాల్గొనకుండా సింగరేణి యాజమాన్యానికి అడ్డుపడ్డది ఎవరో సమాధానం చెప్పాలన్నారు. కోల్ ఇండియా లో కాంట్రాక్టు కార్మికులకు రోజుకు 935 రూ.జీతం చెల్లిస్తుంటే...తెలంగాణ సింగరేణిలో మాత్రం రూ.435 చెల్లిస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నది ఎవరో సమాధానం చెప్పాలన్నారు. కోల్ ఇండియాలో కార్మికులకు అలవెన్సులపై టాక్స్ రియంబర్స్‌మెంట్ ఇస్తుంటే సింగరేణి కార్మికులకు ఎందుకు ఇవ్వట్లేదో ప్రభుత్వం, గుర్తింపు సంఘం జవాబు చెప్పాలని అన్నాడు.

రాసకట్ల నర్సింగ రావుకు వర్కింగ్ కమిటీ సన్మానం

ఇటీవల కాలంలో తన అనుచర గణంతో బిఎమ్మెస్ లో చేరినబిఆర్ఎస్ , టీబీజీకేఎస్ భూపాలపల్లి బ్రాంచి కార్యదర్శి, తెలంగాణ ఉద్యమకారుడు రాసకట్ల నర్సింగారావు రాసకట్ల నర్సింగరావును గోదావరి ఖనిలో జరిగిన బిఎమ్ఎస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో కొత్తకాపు లక్ష్మా రెడ్డి సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ నాయకులు మాధవ్ నాయక్ ,యాదగిరి సత్తయ్య సన్మానించారు. యూనియన్ బోలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. ఎల్ 20 సమావేశాలు కొత్తగూడెం,భూపాలపల్లి, రామగుండం, శ్రీరాంపూర్ లో ఏర్పాటు గురించి తీర్మానించారు.



ఎమ్మెల్యేల చిట్టబహిరంగపరచాలి

- ఎమ్మార్పీఎస్ ధర్నా, రాస్తారోకో

నవతెలంగాణ-పరకాల

రాష్ట్రంలో దళితబంధు అమలు పరచడంలో అవినీతికి పాల్పడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చిట్టాను బహిరంగపరచాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గద్దల సుకుమార్ అన్నారు. ఆదివారం ఎమ్మార్పీఎస్ జాతీయ కన్వీనర్ మందకృష్ణ పిలుపుమేరకు పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఎమ్మార్పీఎస్ నాయకులు బొచ్చు అనంత్ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. గద్దల సుకుమార్ పాల్గొని మాట్లాడుతూ అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను వెంటనే సస్పెండ్ చేయాలని,దళితులను మోసం చేస్తూ సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం మోసపూరిత రాజకీయ పరాకాష్ట అని ఎద్దేవా చేశారు . దళిత బందులో ఇప్పటికైనా ఎమ్మెల్యేల జోక్యాన్ని తగ్గించి రెండో విడత దళిత బందులో నిరుపేదలకు న్యాయం చేసేలా అవినీతి జరగకుండా అమలుపరిచేలా చూడాలని డిమాండ్ చేశారు. దళిత బందులో నిరుపేదల నుండి రెండు నుండి మూడు లక్షల రూపాయలు తీసుకున్న ఎమ్మెల్యేల నుండి డబ్బులను ఇప్పించేలా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. మే 2 నుండి 9 వరకు అన్ని నియోజకవర్గ పట్టణ కేంద్రాల్లో నిరాహార దీక్షలు చేపడుతామని, మే 10న వేలాది మందితో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ల దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. దళితుల పట్ల ప్రభుత్వం చేసిన వాగ్దాన ప్రకారంగా దళిత బందును అందించాలని, దళితులను మోసం చేస్తే రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు హేమంత్, వరుణ్ ,సాగర్, రమేష్ ,నిఖిల్ ,నగేష్, స్టాలిన్, తదితరులు పాల్గొన్నారు.

భట్టి విక్రమార్కతో వేముల మల్లేష్ చర్చలు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఆదిలాబాద్ నుండి ఖమ్మం వరకు పీపుల్స్ మార్చ్ పాదయాత్రను చేపట్టిన సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్కతో స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేముల మల్లేశం నియోజకవర్గ పరిస్థితులపై చర్చించారు. పాదయాత్ర జనగామ నుండి పెంబర్తి వరకు కొనసాగుతున్న తరుణంలో ఆదివారం పలు అంశాలను మల్లేశం భట్టి విక్రమార్కకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గాన్ని కైవసం చేసుకునేందుకు తీసుకోవలసిన పలు చర్యల గురించి భట్టితో పంచుకున్నట్లు మల్లేశం తెలిపారు.

దుర్గాదేవి ఆలయంలో ఎమ్మెల్యే రాజయ్య ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని జీడికల్ గ్రామంలో నిర్వహించిన దుర్గమ్మ పండుగ ఉత్సవానికి తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య ఆదివారం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరకాల రాజు, వైస్ ఎంపిపి కిరణ్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, నాయకులు కుమార్ స్వామి, రవి, లక్ష్మారెడ్డి, మండల నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దళిత బంధు అవినీతిపై విచారణ జరపాలి

నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన



నవతెలంగాణ-లింగాలఘనపురం

దళితబంధు పథకంలో అవినీతి అక్రమాలకు పాల్పడిన ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, నాయకులపై విచారణ జరిపించాలని ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ విగ్రహం వద్ద మహాజన నేత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ ఆయన మాట్లాడుతూ దళిత బంధులో జరిగిన అవినీతి మీద కెసిఆర్ చర్యలు తీసుకొని, అవినీతి చేసిన ఎమ్మెల్యేల చిట్టాను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తూ స్వయంగా ముఖ్యమంత్రి దళితబంధులో అవినీతి జరిగిందని ప్రకటించిన నేపథ్యంలో ఈకేసును హైకోర్టు సుమోటోగా తీసుకొని విచారణ జరపాలని, 2,3 లక్షలు తీసుకున్న ఎమ్మెల్యేల మీద క్రిమినల్ కేసులు నమోదు చేసి, అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను తక్షణమే బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ వారిని వచ్చే ఎన్నికల్లో అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ అర్హులైన దళితులందరికీ న్యాయం చేయాలన్నారు. ఈ నిరసనలోఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్, వీహెచ్పీఎస్, అనుబంధ విభాగాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ మరమ్మతుకు బబ్బురి శ్రీకాంత్ గౌడ్ విరాళం



నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని నల్లకుంట తండ గ్రామంలోని దుర్గామాత దేవాలయ మరమ్మత్తు పనులకు సహాయ సహకారం అందించాలని పెద్దమడూరు గ్రామానికి చెందిన సామాజిక యువ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్‌ను నల్లకుంట తండ గ్రామస్తులు కలిసి కోరగా వెంటనే స్పందించిన యువ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ 50వేల రూపాయలను తమ్ముడు నాగరాజు రైతు కోఆర్డినేటర్ ఆకవరం పెద్దరెడ్డి కారుపోతుల శ్రీనివాస్ చేతుల మీదుగా ఆదివారం నల్లకుంట తండ గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా నల్లకుంట తండ గ్రామస్తులు మాట్లాడుతూ అడిగిన వెంటనే సహాయ సహకారం అందించిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకపు శ్రీనివాస్, పెద్దగోని వెంకటయ్య,నల్లకుంట తండ గ్రామ సర్పంచ్ బానోత్ రాజన్న నాయక్, సురేష్, భాస్కర్ నాయక్, సంతోష్, సీతారాం, మహేందర్, సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ మండల అధ్యక్షులుగా కొత్త వినయ్



నవతెలంగాణ-బయ్యారం

బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో తెలగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త వినయ్ బాబు బీఎస్పీ పార్టీలో చేరడం జరిగింది. తెలంగాణలో బహుజనుల రాజ్యంనీకే కృషి చేయాలని బహుజన వాదాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామానికి ప్రతి ఒక్క గడపా గడపకి బీఎస్పీ జెండా ఎగుర వేయాలని ఆర్ఎస్ ప్రవీణ్ అన్నారు. అదే విధంగా మండల బీఎస్పీ పార్టీ అధ్యక్షులుగా కొత్త వినయ్ బాబును నియమిస్తూ నియామక పత్రం అందించారు. వినయ్‌తో పాటు పలు కుటుంబాలు మండలం నుండి ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు బాదావత్ ప్రతాప్ ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా బాదావత్ ప్రతాప్ మాట్లాడుతూ బిఎస్పి పార్టీ చేస్తున్న కార్యక్రమాలు, ఆర్ఎస్పీ పోరాట పటిమను చూసి పార్టీలో జాయిన్ అవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల అధ్యక్షులు అజ్మీర వెంకన్న, తమ్మిశెట్టి శ్రీరాములు, సాయికుమార్, గణేష్, నరేష్, ఉదయ్ వెంకటేష్, రాంప్రసాద్, లోకేష్ వాసు తదితరులు పాల్గొన్నారు.

బాల్య స్నేహం ఎన్నిటికైనా మధురమే



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో 2022-23 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు ఆదివారం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ బాల్య స్నేహం ఎన్నటికీ మధురమే అని జ్ఞాపకాలను నెమరు వేసుకునే ఉద్దేశంతో పాఠశాలలో గెట్ టుగెదర్ (ఆత్మీయ సమ్మేళనం) పేరుతో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి జ్ఞాపకాలను పంచుకున్నారు. విద్యార్థులు తమకు విద్యాబోధనలు నేర్పిన గురువులను సన్మానించారు. ఎంత ఎదిగినా, ఏ స్థాయిలో ఉన్న, ప్రతి మనిషి జీవన ప్రయాణంలో ఏదో ఒకచోట జ్ఞాపకాలతో జీవించాల్సిందే. ఇలా అందరినీ కలవడం మాకు ఎంతో సంతోషంగా ఉంది అని పలువురు విద్యార్థులు అన్నారు. విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదివి, సన్మార్గంలో నడిచి, ఉత్తమమైనజీవనాన్ని గడపాలని సిద్ధార్థ గురుకుల విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, రవీందర్, పూర్వ విద్యార్థులు కార్తీక్, సుకన్య, గౌతమి, స్రవంతి, రామ్ చంద్, మమత, వంశీ తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరంపై పోలీసుల దాడి

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని ఎర్రకుంట తండా శివారు అటవీ ప్రాంతంలో గుడుంబా కాస్తున్న స్థావరాల్లపై గూడూరు ఎస్సై లు రాణా ప్రతాప్, దిలీప్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం దాడులు నిర్వహించారు పక్క సమాచారంతో సావరం వద్దకు చేరుకున్న పోలీసులు 1000 లీటర్ల బెల్లం వానకాన్ని ధ్వంసం చేసి ఎనిమిది లీటర్ల గుడాంబాను సీజ్ చేశారు అదే తండా కు చెందిన బోడ సురేష్ పై కేసు నమోదు చేశారు గుడుంబా కాచిన విక్రయించిన కఠిన చర్యలు ఉంటాయని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



వీవోఏల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి





నవతెలంగాణ-నెల్లికుదురు

వివోఎల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీరవెల్లి యాదగిరి రడ్డి అన్నారు. నెల్లికుదురు మండల కేంద్రంలో జరుగుతున్న వివోఎల నిరవధిక సమ్మెకు సంఘీభావంగా సర్పంచులతో కలిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు బీరవెల్లి యాదగిరి రెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐకెపి వివోఏలు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించి వారికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని సెర్పు ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. సంఘీభావం తెలిపిన వారిలో సిఐటియు మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు, సిపిఎం మండల కార్యదర్శి పెరుమాళ్ళ తిలక్ బాబు, గ్రామపంచాయతీ సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు భీముడు, మాన్య నాయక్, గాయపు జయపాల్ రెడ్డి, నరేష్, జయ, మాన్సింగ్, పద్మ, సాయిలు, ఐకేపీ వివోఎలు హనుమంతు, బీరు యాకయ్య, రాధిక, స్వప్న, సరిత, హైమావతి, నాశ్వాధి, బేగం, విజయలక్ష్మి, ఆదిలక్ష్మి, యాకమ్మ, రేణుక, అశోక్, బాలాజీ, ఉష, ఉపేందర్, శ్వేత, కవిత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఆకులు తింటూ వివోఏల నిరసన

గార్ల : వివోఏలు తమ సమస్యలను పరిష్కరించాలని గత 14 రోజులు గా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ ఐకేపి ఉద్యోగుల సంఘం (సిఐటియు) అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమ్మె ఆదివారం 14వ రోజుకు చేరుకున్న సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో వివోఏలు చెట్ల ఆకులను తింటూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వివోఏల కు నెలకు 26 వేల రూపాయల వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని, అర్హులైన వివోఏలను సిసిలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.భీమా సౌకర్యం, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి, డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేసి ఐకెపి సంస్థ నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల శోభ,మండలనాయకులు ఉమా,వినోద,జ్యోతి,సురేష్, మంగ్యి రమా, అనిత, వీరలక్ష్మి, సరోజ, కల్పన తదితరులు ఉన్నారు.

దళారులను మించిన దగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు

నవతెలంగాణ-దంతాలపల్లి

తెలంగాణ ప్రభుత్వంలో రైతును రాజు చేయాలనే సంకల్పంతో తెలంగాణ సీఎం కేసీఆర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, కొనుగోలు కేంద్రాల ద్వారా అన్నదాతలు దళారుల చేతిలో మోసపోకుండా కొనుగోలు కేంద్రాల ద్వారానే వరి ధాన్యం అమ్ముకోవాలని రైతుల కోసం ప్రతిష్టాత్మకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మండల వెంకన్న మాట్లాడుతూ వానాకాలం రైతులు పండించిన పంటను విక్రయించిన తర్వాత రవాణా ఖర్చుల కింద ఒక బస్తాకి 12 రూపాయలు చొప్పున ప్రభుత్వం రైతులకు ఇస్తున్నామని అధికారులు, ప్రజా ప్రతినిధులు చెప్తూ రైతులకు ఇవ్వాల్సిన రవాణా ఖర్చులు ఇవ్వకుండా రైతుల్ని మోసం చేస్తున్నారని, అలాగే ఒక బస్తాకి 41 కేజీల150 గ్రాముల చొప్పున తూకం వేసి, రైతులకు తరుగు పేరుతో బస్తాకి 1కేజీ 150 గ్రాముల ధాన్యాన్ని దోచుకోవడం 'దళారులకు మించిన దగాకి' ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేరాఫ్ అడ్రస్‌గా తయారవుతున్నాయని, అందువల్ల దళారుల కంటే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు దగాకు గురవుతున్నారన్నారు. వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో రాశులు పోసి 20 రోజులు అవుతున్న ఇప్పటివరకు కాంటాలు పెట్టకపోవడంతో పాటు అకాల వర్షాలకు దాన్యం రాశులు తడిసి ముద్దవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం దురదష్టకరం అన్నారు. కాంటాలు అయిన తర్వాత రైతులకు వెంటనే ఇవ్వాల్సిన డబ్బులను నెలల తరబడి పిఎసిఎస్ సెంటర్ల చుట్టూ తిప్పుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కాంటాలు పెట్టి దాన్యాన్ని అమ్మిన రోజే రైతులకు దాన్యపు సొమ్ము విలువలకు అదే రోజు చెక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏఐకేఎంఎస్ తొర్రూర్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు ఊడుగుల లింగన్న, చీర యాకయ్య, లింగయ్య,పాషా పాల్గొన్నారు.

మూడో రోజు సమ్మెలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు







నవతెలంగాణ-గూడూరు

ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె ఆదివారం నాటికి మూడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా గూడూరు మండల పరిషత్ కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జేపీఎస్‌ల మండల అధ్యక్షులు శ్రీకాంత్, జనరల్ కార్యదర్శి రమేష్, కార్యదర్శులు రామకృష్ణ, రమేష్, మధు, రాజుదిన్, ధనలక్ష్మి, నిషాద్, రోదే పాల్గొన్నారు.

గార్ల : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబిషనరీ సమయం ముగిసిందని ప్రభుత్వం వెంటనే జేపీఎస్‌లను రెగ్యులర్ చేస్తూ జీవోను విడుదల చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు కిషన్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు.జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని రాష్ట్ర వ్యాప్తం పిలుపులో భాగంగా స్థానిక ఎంపిడివో కార్యాలయంలో చేపట్టిన సమ్మె మూడవ రోజుకు చేరుకున్న సందర్భంగా ఆదివారం కబడ్డీ ఆడుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాల తరువాత జేపీఎస్‌లను క్రమబద్ధీకరిస్తామని సిఎం కేసీఆర్ ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని కోరారు. ఈ సమ్మెలో జేపీఎస్‌లు సరిత, సరస్వతి, లలిత,క్రాంతి కుమార్, వెంకటేశ్వర్లు, రమేష్, రామకృష్ణ, మంగిలాల్, వెంకటేశ్వర్లు, కుమార్, అభిలాష్, సురేందర్, కిరణ్, నరసింహారావు, రాజేందర్, కిషోర్,వెంకటేష్ ఉన్నారు.

నెల్లికుదురు: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వం డిమాండ్ చేసినట్లు సర్పంచ్ల ఫోరం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీరవెల్లి యాదగిరి రెడ్డి, సర్పంచ్ల మండలం అధ్యక్షుడు భీముడు ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె ఆదివారం రోజుకు మూడో రోజు సందర్భంగా కబడ్డీ ఆడి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు దీనికి సిపిఎం మండల కార్యదర్శి పెరుమళ్ళ తిలక్ బాబు, సిఐటియు మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు, సర్పంచుల సంఘం నాయకులు సంఘీభావం సంఘీభావం తెలిపి మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామస్థాయిలో గ్రామాల అభివృద్ధి కోసం ప్రజల బాగోగు కోసం ఎంతగానో కషి చేశారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకంలో మీరు భాగస్వాములై గ్రామంలో ప్రతి గడపకు చేరవేసి అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహించారన్నారు. ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రకటించి రెగ్యులర్ చేయాలని, నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ పీరియడ్‌ను సర్వీసులోకి తీసుకొని రెగ్యులరైజ్ చేయాలని, మృతి చెందిన పంచాయతీ కార్యదర్శుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశ కల్పించి వీరి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు భీముడు, సర్పంచులు గాయపు జయపాల్ రెడ్డి, మాంగ్యా నాయక్, నరేష్, జయ, మాన్సింగ్, పద్మ, సాయిలు, జేపీఎస్ కార్యదర్శులు ప్రవీణ్ రాజేష్ అరుణ, రాజమణి, విప్లవ, సారిక, రాకేష్, సరిత, అశ్విని, శరత్, గణేష్, ఉమేష్, వివిధ గ్రామాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

రైతు ఆరుగాలంకరించి పండించిన పంటను అకాల వర్షం పడడంతో తడిసి పోయిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఏ ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని రైతులు తిరుపతి సంపత్ రావు సాయిలు, సిఐటియు కార్యదర్శి ఈసంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం కురిసిన వర్షానికి వడ్లల్లోకి నీరు రాకుండా కాల్వను ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఇటీవల వర్షాలు కురవడంతో కొంతమంది రైతుల ఓట్లు తడిసినాయన్నారు. ధాన్యం ఆరబోద్దామంటే మబ్బులు వచ్చి వర్షాలు ఎప్పుడు పడతాయి అనే భయంలో రైతులు ఉన్నారని, ఒకవేళ ఆరబోసిన ఎప్పుడు వర్షం పడుతుందనే భయంలో రైతులు భయాందోళన గురవుతున్నారన్నారు. ఇలాంటి సమయంలో కొనుగోల కేంద్రంలో వెంటనే కాంటాలు నిర్వహించి వెంట వెంటనే లారీలో ఎగుమతులు పిల్లలకు సప్లై చేయాలన్నారు. రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ధాన్యం పండించి కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే అవి ఎప్పుడు కాంటాలైతాయో..? అడ్డ డబ్బులు చేతికి వస్తాయా..? రావా..?అనే భయాందోళనలో రైతు కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. ఇలాంటి సమయంలోనే ప్రభుత్వాలు ఆదుకోవాలని తెలిపారు. తడిసిన ధాన్యాన్ని రైతుల వద్ద ఎటువంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేసేందుకు రైతులను ఇబ్బందులకు గురికాకుండా అధికారులు ప్రభుత్వ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ఎరుకల కులాస్తులకు జీవనోపాధి కల్పించాలి

జిల్లా అధ్యక్షుడు పేరం వీరస్వామి



నవతెలంగాణ-పెద్దవంగర

ఎరుకల కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం జీవనోపాధి కల్పించాలని ఎరుకల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు పేరం వీరస్వామి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఎరుకల కురస్తులకు పందులు సాదుకోవడానికి జీవో విడుదల చేసింది కానీ, నాటి నుండి నేటి వరకు ఎలాంటి సబ్సిడీరుణాలు ఇవ్వడం లేదన్నారు. తమ కులస్తులలో 50 శాతం మంది పందులను సాదుకుంటూ జీవనోపాధి పొందుతున్నారన్నారు. ఆర్థికంగా వెనుకబడిన ఎరుకల కులస్తులను. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పించాలన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాదగాని వెంకన్న, జిల్లా గౌరవ అధ్యక్షుడు కుతాడి సంపత్, జిల్లా ఉపాధ్యక్షుడు రాయపురం శ్రీనివాస్, మాదగాని నరేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు నడిగడ్డ శైలజ, కురవి మండల అధ్యక్షుడు మూకరి వెంకన్న, రాయపురం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-చెన్నారావుపేట

ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక గుట్టల్లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న మూడు రోజుల తర్వాత మృతదేహం లభ్యమైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం ప్రకారం మండలంలోని ధర్మ తండా గ్రామపంచాయతీ పరిధిలోని హట్టితండకు చెందిన బాదావత్ బద్రు 28 రోజువారి కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఇటీవల ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావడంతో ఏప్రిల్ 27న ఎల్లాయిగూడెం గ్రామ సమీపాన గుట్టల్లో పురుగుల మందు తాగాడు. ఆరోజు నుంచి భద్రపోను స్విచ్ ఆఫ్‌లో ఉంది. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. కాగా ఆదివారం ఉదయం పొలం వద్దకు వెళుతున్న రైతులకు దుర్వాసన రావడంతో దగ్గరికి వెళ్లి చూడగా డెడ్ బాడీ కనిపించింది. రైతులు అందించిన సమాచారంతో తండవాసులు చూసి భద్రు మృతదేహంగా గుర్తించారు సమాచారం అందుకున్న పోలీసులు డెడ్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు.

ట్రాలీ ఆటో ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ట్రాలీ ఆటో ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని చాగల్లు గ్రామంలో ఆదివారం జరిగింది. జాతీయ రహదారిపై హైద్రాబాద్ నుంచి హన్మకొండ వైపుగా వెళ్తున్న ట్రాలీ ఆటో అతివేగంతో సైకిల్ పై వెళ్తున్న జాపరకొండ పెంటయ్య (50)ను ఢీ కొనగా మృతి చెందాడు.మృతుని కుమారుడు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాఘవేందర్ తెలిపారు.

మూడు క్వింటాళ్ల నల్ల బెల్లం స్వాధీనం-కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

అక్రమంగా నిల్వ చేసిన మూడు క్వింటాళ్ల నల్ల బెల్లాన్ని పోలీసులు స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో ఆదివారం జరిగింది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సీతంపేట గ్రామ శివారులో గుగులోత్ రాందాస్ అనే రైతు తనపంట చేనులో 3 క్వింటాళ్ళ నల్ల బెల్లం, 50 కేజీల పటిక బెల్లాన్ని ఉంచారనే విశ్వాసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.





అంగన్వాడీలకు సన్న బియ్యం : మంత్రి సత్యవతి

నవతెలంగాణ-మహబూబాబాద్

నూతనంగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో రాష్ట్ర గిరిజన, స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ ఆసీనులయ్యారు. ఆదివారం సచివాలయంలో ఆసీనురాలైన మంత్రి అంగన్వాడిలకు సన్నబియ్యం పంపిణీ, రాంజీ గోండ్ మ్యూజియానికి 10 కోట్ల రూపాయల మంజూరు ఇస్తూ ఫైల్స్ పై మంత్రి సత్యవతి రాథోడ్ సంతకం చేశారు. అనంతరం మంత్రి సత్యవతి రాథోడ్‌కు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, అలుగుబెల్లి నర్సిరెడ్డి, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, ఆరూరి రమేష్, పెద్ది సుదర్శన్ రెడ్డి, బానోత్ శంకర్ నాయక్, నన్నపనేని నరేందర్, రేఖానాయక్, గువ్వల బాలరాజు, హరిప్రియ నాయక్, సోయం బాపురావు, బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, గండ్ర వెంకట రమణారెడ్డి, ఎంపీలు మాలోత్ కవిత, పసునూరి దయాకర్ రావు, జడ్పీ చైర్మన్లు కుమారి అంగోత్ బిందు, జగదీష్ కుమార్, సంపత్ రెడ్డి, సుధీర్ రెడ్డి,జీసిసి చైర్మన్ వాల్యా నాయక్, ట్రై కార్ చైర్మన్ రామచంద్రనాయక్, గిరిజన సంక్షేమ శాఖ గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి భారతి హెూలీ కేరి, కలెక్టర్లు శశాంక, భవిష్ మిశ్రా,కృష్ణ ఆదిత్య, ఎస్పీలు శరత్ చంద్రపవార్, గౌష్ ఆలం మంత్రి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ మాజీ శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం చేశామన్నారు. రాబోయే ఎన్నికల్లో కార్యకర్తలు సమిష్టిగా పార్టీ అభివృద్ధికి కృషి చేసి మాధవరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెక్కొండ బ్లాక్ అధ్యక్షులు ఎడ్ల జగన్ మోహన్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి,నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, ఖానపురం మండల అధ్యక్షులు హరి బాబు,మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్లు సర్పంచులు సిద్దేన రమేష్, తప్పేట రమేష్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు పలాటి రమేష్,వీరన్న నాయక్,విజేందర్ గౌడ్, అమీరొద్దీన్,సర్పంచులు తూటి పావని రమేష్, భద్రు నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, బీసీసెల్ మండల ఉపాధ్యక్షులు పెండ్లి రాజేందర్,ఆకుల అశోక్,మండల నాయకులు ఆవుల రాములు, నారాయణ రెడ్డి, భూక్య మోహన్ నాయక్, జోరు వీరయ్య,కూస సుదర్శన్, పోలేపల్లి బిక్షపతి, జక్క వెంకన్న,అంబాల రవి,బొంత సారయ్య, చిట్టె లింగయ్య, చేవ్వా వెంకన్న, చిట్టె రవి పాల్గొన్నారు.

కార్మిక సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-ఖానాపురం

గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో మడిపెద్ది వీరయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ అంటిపెట్టుకొని పనిచేస్తున్న ఇప్పటివరకు పీఎఫ్ సౌకర్యం ఈఎస్ఐ సౌకర్యం కల్పించలేదని, తద్వారా ప్రమాదం జరిగిన కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పనిచేయుచున్న అన్ని తరగతుల ఉద్యోగులకు వేతనాలు పెంచిన ప్రభుత్వం గ్రామపంచాయతీ ఉద్యోగులకు వేతనాలు పెంచలేదని, తక్షణమే మున్సిపల్ ఉద్యోగులకు ఇచ్చిన జీవో నెంబర్ 60 ప్రకారం 15600, 19,500, 22,750 కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలన్నారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వం జారీ చేసిన 51 జీవో సవరణ చేయాలని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ప్రమాద బీమా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న కారోబార్, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా ఇచ్చి పదోన్నతులు కల్పించాలన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులు ఎస్.కె ఉస్మాన్ పాషా, ఉపాధ్యక్షులు నాగేలాలి ఉపేందర్, జాటుతూ రమేష్, ప్రధాన కార్యదర్శి గుగులోతు బిక్షపతి, సహాయ కార్యదర్శి మడి పెద్ది వీరన్న, ప్రచార కార్యదర్శి బోడ వీరన్న, కోశాధికారి అందె విజయ్, కమిటీ సభ్యులుగా పోషణ ఐలమల్లు, బానోతు స్వామి, మూడు అచ్చ కోడూరు వెంకటమ్మ ఎస్కే యాకూబీ, ఎర్ర సోమక్క, సూర రాజు, ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బదాస అశోక్, ముక్కు శీను, మట్టి పార్వతి, ఎండి రసీదు, జి నర్సయ్య, పీత వత్తులచ్చు, మునుగురు శాంతమ్మ, భూక్యాలాలు జన్ను బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను నివారించి పర్యావరణాన్ని కాపాడాలి

మున్సిపల్ కమిషనర్ రాజు



నవతెలంగాణ-మరిపెడ



పర్యావరణ పరిరక్షణ కోసం మరిపెడ మున్సిపాలిటీలో ప్లాస్టిక్ కవర్లను, ప్లాస్టిక్ వస్తువులను నివారించాలని పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు మీద ఉంటుందని అందరూ బాధ్యతగా ప్లాస్టిక్ నివారణ చేయాలని మరిపెడ మున్సిపల్ కమిషనర్ ఏ.రాజు అన్నారు. ఆదివారం మరిపెడ పట్టణ కేంద్రంలోని అంగడి బజారులో పలువురు కూరగాయల వ్యాపారుల నుండి ప్లాస్టిక్ కవర్లను ఆయన స్వాధీనపరుచుకున్నారు. మున్సిపల్ సిబ్బందిని వెంట తీసుకురాకుండా సింగిల్‌గా వెళ్లి కూరగాయలు, మటన్, చికెన్, కిరాణం సరుకులు వస్తువుల కోసం పట్టణ కేంద్రానికి వచ్చే వినియోగదారులకు ఆయన అవగాహన కల్పించారు. తప్పనిసరిగా ఇంటి నుండి సంచులు తెచ్చుకోవాలని పట్టణ వాసులకు సూచించారు. ఇప్పటినుండి ప్లాస్టిక్ కవర్లు అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పలువురి వ్యాపారులను హెచ్చరించారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం



నవతెలంగాణ-మహబూబాబాద్

శ్రీ శ్రీ శ్రీ జగద్గురు మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి 330వ ఆరాధన మహోత్సవం కన్నుల పండుగగా స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం మహబూబాబాద్‌లో దేవాలయ ట్రస్ట్ చైర్మన్ బ్రహ్మశ్రీ పమ్మి సనాతనాచారి అనురాధ, ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ తాడూరు మాధవాచారి గీతాదేవి దంపతులు, ట్రస్టు సభ్యులు వలబోజు సోమయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పంపి సనాతన చారి మాట్లాడారు. శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి త్రికాల జ్ఞాని భూత భవిష్యత్ వర్తమాన కాలాలలో జరుగు, జరగబోవు సంఘటనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పమ్మి చిరంజీవాచారి ప్రభావతి దేవి, బొల్లోజు రత్నమాచారి, శ్రీపాది శ్రీనివాసచారి పమ్మి చిన్న, మడుపు రవీందర్ ప్రమీల, ఏర్రోజు వెంకటాచారి, విజయగిరి రాజమౌళి మనీ, తదితర భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులందరికీ భోజన వితరణ బ్రహ్మశ్రీ సనతనాచారి అనురాధ గారు దాదాపు 200మందికి ఏర్పాటు చేశారు.

నేటి ప్రజావాణి రద్దు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా అధికారులంతా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో మండలాలకు ప్రత్యేక అధికారులుగా నియమించినందున గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు పంటల, ఆస్తి, పశువుల ప్రాణ నష్టం అంచనా వేయడానికి సర్వే కోసం నియమించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని, ధరఖాస్తులతో మే 1న కలెక్టరేట్‌కు రావద్దని కోరారు.

మంచినీటి సరఫరాను ప్రారంభించిన సర్పంచ్

నవతెలంగాణ-గార్ల



రానున్న వేసవికాలంలో పట్టణ ప్రజలకు మంచినీటి ఎద్దడి నివారిస్తూ ప్రజల దాహార్తిని తీర్చడానికి గ్రామపంచాయతీ కృషి చేస్తుందని సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ అన్నారు. స్థానిక ఫిల్టర్ బెడ్లో ఇటీవలే మరమ్మత్తులకు గురైన మోటర్ పైపులను గత మూడు రోజులుగా యుద్ధ ప్రతిపాదికన మరమ్మతులు చేపట్టి ఆదివారం మంచి నీటి సరఫరాను ప్రారంభించి మాట్లాడారు. పట్టణ ప్రజలు, పాలకవర్గ సభ్యుల సూచనల మేరకు ఫిల్టర్ బెడ్ పైపులైన్‌లను 1.50 లక్షల రూపాయల వ్యయంతో మరమ్మత్తులు చేపట్టి మంచి నీటి సరఫరాను పునరుద్ధరించినట్లు ఆయన తెలిపారు.



కొనుగోలు కేంద్రాల్లో దోపిడీ

సీపీఎం మండల కార్యదర్శి సారయ్య

నవతెలంగాణ-పాలకుర్తి

ఎండనక, వాననక ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కొనేందుకు ఏర్పాటుచేసినకొనుగోలు కేంద్రాల్లో రైతులు దోపిడీకి గురవుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య ఆరోపించారు. ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మండలంలోని గూడూరులో రైతులు రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ రైతు పండించిన ధాన్యాన్ని దోపిడీ చేస్తున్న ఐకెపి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు వెళితే తాలు పేరుతో, మ్యాచర్ పేరుతో 40 కిలోల బస్తాకు రెండు కిలోలు అదనంగా తూకం వేస్తున్నారని విమర్శించారు. 17శాతం లోపు మ్యాచర్ వచ్చి తేమ శాతం లేని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే కొనుగోలు కేంద్రంలోని నిర్వాహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఒంగోలు కేంద్రాల్లో నిర్వాహకులు చేస్తున్న దోపిడిని నివారించేందుకు జిల్లా స్థాయి అధికారులు వెంటనే చర్యలు చేపట్టి దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

సమాజ చైతన్య వారధి శ్రీ శ్రీ : సంకెపల్లి శ్రీనివాస రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్



శ్రీ శ్రీ సమాజ చైతన్య వారధి అని శుభోదయం సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు సంకెపల్లి శ్రీనివాస రెడ్డి తెలిపారు.స్థానిక బ్యాంక్ కాలనీలోని కార్యాలయంలో శుభోదయం సాహిత్య, సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ అమ్మ దీవెన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ జయంతి సందర్భముగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కవులు తమ కవితలతో అక్షర నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ శ్రీ శ్రీ మహా ప్రస్థానం, మరో ప్రస్థానం కవితా సంపుటి కలో రిక్షా కార్మికులు, పరిశ్రమలో పని చేసే కార్మికులు, రైతు కూలీలు, రైతుల గూర్చి అట్టడుగు వర్గాల ఆవేదనను తెలియ చేశాడు. దోపిడి వ్యవస్థను,ఫాసిస్ట్ విధానాలను వ్యతిరేకించాడు. రెండవ ప్రపంచ యుద్ధ సమయములో అగ్ర రాజ్యాల ఆధిపత్య విధానాలను ఖండించాడు. శ్రీ శ్రీ కేవలం వచన కవిత్వంలోనే కాకుండా పద్య కవిత్వంలో కూడా ప్రసిద్ధి చెందిన కవి. ఒక వైపు విరసంలో పని చేస్తూ మరొక వైపు దేశభక్తి గీతాలు వ్రాసి ప్రజలను చైతన్య పరిచాడు.శ్రీ శ్రీ ఏనాడూ అవార్డుల కోసం పురస్కారంల కోసం పాకు లాడకుండా తాను నమ్మిన ప్రజాస్వామ్య, స్వామ్యవాద సోషలిస్ట్ సిద్ధాంతాల వ్యాప్తికి సాహిత్యం ద్వార విశేష కృషి చేసిన మహాకవి శ్రీ శ్రీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమ్మ దీవెన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సంకెపల్లి కీర్తనారెడ్డి, కవులు లక్ష్మి కాంతరావు, బొడ్డుపల్లి పాపయ్య, కె.నరసయ్య, బి.వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

బుడిగ జంగాలకు చట్టసభల్లో ప్రాధాన్యత లేకుండా పోతోంది

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

బుడిగ జంగాలకు చట్టసభల్లో ప్రాధాన్యత లేకుండా పోతోందని, తక్షణమే రానున్న ఎన్నికల్లో తమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు చింతల యాదగిరికి ఎమ్మెల్యే టిక్కెట్టు ఇవ్వాలని బేడ, బుడిగ జంగాల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు పాసర్లపూడి లక్ష్మీ డిమాండ్ చేశారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో నాయకులు మోటం బాలక్రిష్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో 6లక్షల 50వేలకు పైగా బేడ, బుడిగ జంగాల కుటుంబాలున్నాయన్నారు. ఇంతటి జనాభా కలిగిన తమకు రాజకీయంగా సముచిత ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో రెండు ఎస్సీ రిజర్వుడు గల నియోజక వర్గ ప్రాంతాలైన వర్ధన్న పేట నియోజక వర్గంలో తమ రాష్ట్ర అధ్యక్షుడు చింతల యాదగిరికి మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఒక్క ఎమ్మెల్యేగా గాని, అటు లోకసభ సభ్యుడిగా గానీ ఏ ఒక్క బేడ, బుడిగ జంగాల వ్యక్తి లేరని ఇప్పటికైనా బేడ, బుడిగ జంగాలకు చట్టసభల్లో తగిన ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ తమను రాజకీయంగా చైతన్య వంతులుగా చేసేందుకు అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మోటం నాగార్జున, లక్ష్మీ నరసింహ, కోశాధికారి ప్రసాద్, సలహాదారు మోటం బాలక్రిష్ణ, వెంకటేష్, జగదీష్, కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలకు తడిసి ముద్దైన ధాన్యం



నవతెలంగాణ-పాలకుర్తి

అకాల వర్షాలతో అన్నదాత ఆగమవుచున్నాడు. ఆరుగాలం కష్టపడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన అన్నదాతకు అకాల వర్షాలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాలకు సరిపడా పరదాలు అందించాల్సిన అధికారులు పరదాలు అందించకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ధాన్యంరాశుల్లోకి నీరు చేరడంతో రైతులు ధాన్యాన్ని వేరు చేసి ఆరబెట్టుకోవడం ఇబ్బందిగా మారింది. ఎండాకాలం వానకాలంగా మారి ఎడతెరిపి లేకుండా వర్షాలు పడడంతో ధాన్యం రాశులను ఆరబోయడం వర్షానికి తడవడం అన్నదాతకు అంతుచిక్కడం లేదు. ఎలాంటి కోతలు లేకుండా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు కోరుచున్నారు.

మానుకోట సుందరయ్య నగర్‌లో కార్డెన్ సెర్చ్

15 వాహనాలు, మద్యం స్వాధీనం

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ డీఎస్పీ రమణబాబు ఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారుజామున పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు సెర్చ్ కొనసాగింది. ఈ తనిఖీలలో ఇద్దరు సీఐలు ఆరుగురు ఎస్సైలు 35 మంది పోలీసులు పాల్గొన్నారు ఈ సందర్భంగా డిఎస్పి రమణబాబు మాట్లాడారు. మహబూబాబాద్ పట్టణంలో పత్రాలు లేని 15 వాహనాలు రెండు మద్యం కేసులు నమోదు చేసి అక్రమంగా నిలువ వేసిన బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకుని ధ్వంసం చేసినట్లు తెలిపారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు





నవతెలంగాణ-తొర్రూరు

22 ఏళ్ల సుదీర్ఘ విరామం అనంతరం ఒకే పాఠశాలలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులందరూ ఒక్క చోట కలుసుకున్నారు. పాఠశాల స్మృతులను నెమరు వేసుకున్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2001-02 బెస్ట్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. రెండు దశాబ్దాల క్రితం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు పూలదండలతో సత్కరించారు.గురువులకు పాదపూజ చేసి గౌరవించారు. ఆశీస్సులు పొంది అనుభూతి చెందారు.తమ విద్యార్థులు ఉన్నత స్థాయిల్లో స్థిరపడ్డారని తెలుసుకున్న ఉపాధ్యాయులు ఆనందించారు. ఉపాధ్యాయులతో అనుబంధం, స్నేహితులతో చేసిన అల్లరి, తరగతి గదిలో పొందిన జ్ఞానం, పాఠశాలలోని అనుభవాలను ఒక్కొక్కటి గుర్తు చేసుకున్నారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆడి పాడి సందడి చేశారు. సమ్మేళనానికి హాజరైన మహిళలకు చీరలు బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు సోమిరెడ్డి, రాజాబాబు, కర్ణాకర్, సంజీవరెడ్డి, వెంకన్న, శ్రీనివాస్, బ్రహ్మయ్య మమత, సోమయ్య అచ్చిరెడ్డి, సత్యారెడ్డి, పూర్వ విద్యార్థులు గుగులోత్ రమేష్,సోమేశ్వరి,రాధిక, సంధ్య, పద్మ, ఇందిర, లక్ష్మి వీరన్న, కుమారస్వామి, సంపత్, వినయ్, రమేష్, నరేష్, కృష్ణ, మురళి తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 2003-04 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం స్థానిక రైతు వేదికలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాడు పదో తరగతిలో చదువుకొని దురదృష్టవశాస్తూ మరణించిన స్నేహితులను, గురువును గుర్తు చసుకొని రెండు నిమిషాల మౌనం పాటించారు. అనంతరం పదవ తరగతిలో విద్యార్థులు నాడు చేసిన పనులను గురించి చర్చించుకుంటూ ఏ ఉపాధ్యాయులు ఎలా విద్య బుద్ధులు చెప్పేవారో నెమరు వేసుకున్నారు. అనంతరం గురువులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు యాకుబ్ రెడ్డి, రాజ్ కుమార్, చంద్రమౌళి, బద్రీనాథ్, జ్యోతిలక్ష్మి, సంధ్యారాణి, నసీమా, ఉన్నత పాఠశాల పూర్వ ఎస్ఎంసి చైర్మన్ గంగిశెట్టి శ్రీనివాస్, పూర్వ పదవ తరగతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ : జిల్లా కేంద్రంలోని కంకరబోడు జడ్పీ హైస్కూల్ అవరణంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మెళనం ఆదివారం ఘనంగా జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వల చేసి, అనంతరం వందేమాతర గీతం ఆలపించారు. 1993-94 పదో తరగతి బ్యాచ్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని ఆటాపాటలతో అందరినీ అలరించారు.29సంవత్సరాల క్రితం చదువుకున్న సందర్భంగా ఆనాటి మధురానుభూతులు, స్మృతులను నెమరు వేసుకుంటూ స్థితి గతులను పంచుకుంటూ సంతోషంగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులు శీలం నారాయణ, గుళ్లపల్లి సత్యనారాయణ, వీరస్వామి శాలువాలు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.ఈ సమావేశంలో చనిపోయిన విద్యార్థులు, ఉపాధ్యాయుల పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో



పూర్వ విద్యార్థులు శివప్రసాద్, దాసరి శేఖర్, సంపత్, వక్కల శ్రీనివాస్, మధుకర్, నరేందర్, బాబురావు, గుండెల రాజు, సుధాకర్, రఘు, రఫత్, సుల్తానా, కవిత, కోమల, నాగన్న, వెంకన్న, ముజాహిద్, సాబీర్, గోపీ, బావ్‌సింగ్ తదితరులు ఉన్నారు.

బయ్యారం: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1991-92 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించు కోవడం జరిగింది. ఈ సందర్భంగా గురువులను సన్మానించారు. ఉపన్యాసాలు,చదువుకున్న జ్ఞాపకాలను నెమర వేసుకుని, వారి స్థితిగతుల గురించి చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, ప్రభాకర్ రావు, పోటు నారాయణ, హనుమంతరావు, సాంబశివరావు, సి.వెంకటేశ్వరావు, పుల్లయ్య చంద్రశేఖర్, శంకరయ్య రఘులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గణేష్, వేణు, గిరిబాబు, అరుణ్ కుమార్, సైదులు, భాస్కర్, రమేష్, దామోదర్, కవిత, కష్ణకుమారి, అరుణ, కృష్ణ వేణి, తస్కీనీ, వాసు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట

దళిత బంధు పథకంలో లబ్దిదారుల వద్ద 2 నుండి 3 లక్షల రూపాయలు తీసుకున్న ఎమ్మెల్యేల చిట్టాను ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల ముందు వెంటనే బహిరంగపరచాలని ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ మాదిగ డిమాండ్ చేశారు. అది వారం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఎంఎస్పీ, ఎంఆర్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎంఎస్పీ బచ్చన్నపేట మండల ఇంచార్జి అల్వాల నర్సింగరావు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. జనగామ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణలో అవినీతిలేని పాలనను అందిస్తామని, కన్న కొడుకు తప్పు చేసినా సహించేది లేదని మాట్లాడిన కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అత్యంత పేద వాళ్ళు అయిన దళితుల నుండి 3 లక్షలు లంచం తీసుకుంటుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అవినీతి ఎమ్మెల్యేల చిట్టా ఉందని మాట్లాడుతున్న కేసీఆర్ ఎమ్మెల్యేల మీద చర్యలు తీసుకోకుండా కేవలం హెచ్చరిక చేసి వదిలేయడమంటే వారి అవినీతిని స్వయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రోత్సహిస్తున్నట్లుగా ఉందన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధులో అవినీతి చేసిన ఎమ్మెల్యేలను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ నుండి సస్పెండ్ చేయకపోతే కేసీఆర్ ప్రభుత్వమే అవినీతి ప్రభుత్వమని దళిత సమాజం భావిస్తుందని అన్నారు.కేసీఆర్ అవినీతి ఎమ్మెల్యేలను కాపాడుకునే యత్నం చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర గవర్నర్ తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఎమ్మెల్యేల చిట్టాను తెప్పించుకోవాలన్నారు. దళిత బంధులో ఎమ్మెల్యేలు తీసుకున్న డబ్బులను తిరిగి లబ్ధిదారులకు ఇప్పించాలని డిమాండ్ చేశారు. దళిత బంధులో ఎమ్మెల్యేల జోక్యాన్ని తగ్గించి దళితులకు న్యాయం చేయాలన్నారు.అలాగే ఇప్పటి వరకు దళితబంధును విడతల వారీగా అమలు చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రెండవ విడతగా దళిత బంధును ఇప్పటికి లబ్ధిదారులకు అందించలేక పోయిందన్నారు. ఎమ్మెల్యే చిట్టా బయటపెట్టేంత వంకు పోరాటం ఆగదని, మే 2 నుండి 9 వరకు అన్ని నియోజకవర్గాల్లో నిరాహారదీక్షలు చేపడతామని, మే 10న వేలాది మందితో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్లను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ నాయకులు నల్ల అంజయ్య మాదిగ, కర్రే యాదగిరి మాదిగ, కర్రే అంజయ్య, బందారం రాజయ్య, బందారం నరసయ్య, ద్యాగర కనకయ్య ఎంఆర్పిఎస్ నాయకులు చిన్న నవీన్ మాదిగ, అల్వాల మహేష్ మాదిగలు పాల్గొన్నారు.

తరిగొప్పుల : మండల కేంద్రంలో స్థానిక బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు మహాజన సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహాజన సోషలిస్టు పార్టీ తరిగొప్పుల మండల ఇంచార్జీ గద్దల కిషోర్ మాదిగా పాల్గొని మాట్లాడుతూ దళిత బంధు పథకంలో 2 నుండి 3 లక్షల రూపాయలు లంచం తీసుకున్న ఎమ్మెల్యేల చిట్టాను సీఎం కేసీఆర్ బహిర్గతం చేయాలని, దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను తక్షణమే బారస పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా నాయకులు చుంచు రాజు మాదిగ, కొంపెల్లి అంబేద్కర్ మాదిగ,వడ్లూరి సునీల్. ఎర్రవెల్లి ప్రతాప్. ఖతా రాములు.సిరిగిరి కుమార్.జోగు యాదయ్య. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జైభారత్ ఎస్సీ, ఎస్టీ, బీసీ పోరాట వేదికల జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూరు

ఎస్సీ,ఎస్టీ,బీసీల హక్కుల కోసం గత రెండు దశాబ్దాలుగా జైభారత్ రెండు తెలుగు రాష్ట్రాలలో ఉద్యమిస్తుందని జైభారత్ జాతీయ ఉపాధ్యక్షులు గుండు వెంకన్న అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో జరిగిన జైభారత్ సామాజిక విప్లవ రణభేరి జిల్లా శాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఖదిజ్ఞాసి గుండు వెంకన్న మాట్లాడుతూ కుల నిర్మూలన కోసం పనిచేసిన నారాయణగురు, పూలే, అంబేడ్కర్, గాంధీ, ఠక్కర్ పాపా, లోహియా తదితర నాయకుల ఆశయమే ప్రధాన లక్ష్యంగా జైభారత్ ఎస్సి, ఎస్టీ, బీసీ,పోరాట వేదికలు పనిచేస్తున్నాయన్నారు. అనంతరం జై భారత్ ఎస్టీ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఖదిజ్ఞాసి శ్రీను నాయక్ మాట్లాడుతూ షెడ్యూల్డు తెగల, షెడ్యూల్డు కులాల అభ్యున్నతికి, ఎస్సి,ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణకు జైభారత్ పోరాటం చేస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లలో సదుపాయాల మెరుగుదల కోసం, ఆధునికరణ కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.జైభారత్ బీసీ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఖదిజ్ఞాసి రామన్న మాట్లాడుతూ బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించేవరకు జైభారత్ బీసీ పోరాట వేదిక ఉద్యమిస్తోందన్నారు.జైభారత్ ఎస్సి పోరాట వేదిక రాష్ట్ర కార్యదర్శి వల్లూరిమధు మాదిగ మాట్లాడుతూ సఫాయి పనిలో భాగంగా డ్రై లెట్రిన్లను శుభ్రం చేసే పనిలో మనుషుల్ని వినియోగించడాన్నీ, మ్యాన్ హెూళల్లో, సెప్టిక్ ట్యాంకుల్లో మనుషుల్ని దింపి అమానవీయ రీతిలో పని చేయించే విధానాన్ని జైభారత్ ఎస్సి పోరాట వేదిక తీవ్రంగా ఖండిస్తోందన్నారు. మ్యానువల్ స్కావెంజింగ్‌కు యంత్రాలను ఉపయోగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జైభారత్ ఎస్సి పోరాట వేదిక జిల్లా అధ్యక్షులుగా వెలిశాల శ్యామ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పంతెం విజేందర్,జిల్లా ఉపాధ్యక్షులుగా సంది అనిల్, పందుల మధు, జిల్లా కార్యదర్శులుగా ఎనుమల అనిల్, బందు వెంకన్న, జైభారత్ బీసీ పోరాట వేదిక జిల్లా అధ్యక్షులుగా గొల్లపల్లి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జానీ పాషా, జిల్లా ఉపాధ్యక్షులుగా రామగిరి ఉపేందర్, జిల్లా కార్యదర్శులుగా గుర్రాల రంజిత్, రామగిరి సతీష్, జైభారత్ ఎస్టీ పోరాట వేదిక జిల్లా అధ్యక్షులుగా పానుబోతు బాలాజీ, ప్రధాన కార్యదర్శిగా జాతోత్ సురేందర్, జిల్లా ఉపాధ్యక్షులుగా జటోత్ బిక్షు నాయక్, జిల్లా కార్యదర్శిగా జతోత్ రమేశ్ లను జిల్లా సమితి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ బాధ్యులు మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ, బీసీల సమస్యలపై ఉద్యమించాడానికి త్వరలో ప్రతి మండలంలో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామనీ, జైభారత్ ఉద్యమాన్ని గ్రామా గ్రామానికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జైభారత్ సామాజిక విప్లవ రణభేరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారయణ గోల, జైభారత్ ఎస్టీ పోరాట వేదిక రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధరావత్ యాకూబ్, జైభారత్ పోరాట వేదికల జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు.

ట్రాక్టర్,బైక్ ఢీ కొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-పర్వతగిరి



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లోని కల్లెడ గ్రామ శివారులో ఆదివారం ద్విచక్రవాహనంను ట్రాక్టర్ ఢీకొట్టడంతో చెరుకొమ్ము తండాకు చెందిన బానోత్ సుబ్బన్న (33)అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.సుబ్బన్న అదే గ్రామ పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్ పని చేస్తున్నాడు.అన్నారం షరీఫ్‌లో ఓ ఫంక్షన్‌కు వెళ్లి వస్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ అతి వేగంతో వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో బైక్ నుండి ట్రాక్టర్ ట్రైర్ల కింద అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడికి ముగ్గురు ఆడ పిల్లలు ఉన్నారు. ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని స్థానికులు కోరుతున్నారు.

కర్ర లోడ్ గూడ్సును ఢీకొని బైక్ వ్యక్తి మృతి

నవతెలంగాణ-దేవరుప్పుల



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై రమేష్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం దేవరుప్పుల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో గల ఎన్.ఎం.ఆర్ గార్డెన్ దగ్గర నిర్మాల గ్రామానికి చెందిన ఉండటి సమ్మయ్య (35) తండ్రి ఉప్పలయ్య జానకిపురం నుండి బంధువుల చావు కార్యక్రమంకు హజరై తిరుగు ప్రయాణం చేస్తున్న సమయంలో పాలకుర్తి మండలం వావిలాల గ్రామానికి చెందిన అశోక్ లిలంద్ గూడ్స్ వాహనం జనగామ వైపు కర్ర లోడుతో వెళుతున్న సమయంలో వాహనం జాయింట్ రాడు విరిగి అక్కడే నిలిపి వాహన యాజమాని వెళ్లగా అటుగా వస్తున్న సమ్మయ్య చీకటిలో గమనించక వాహనంను ఢీకోట్టడంతో సమ్మయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య 5 సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ జేసిబి సహాయంతో కర్రలోడ్‌తో ఉన్న వహనంను రోడ్డుపై నుంచి తొలగించి రోడ్డు సేఫ్టీ కోసం రేడియంను ఏర్పాటు చేశారు. దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సదయ్య, కానిస్టేబుల్ యాకేష్ తదితరులు పాల్గొన్నారు.

రాగి ఆకు పై మేడే ఆకృతిని గీసిన కళాకారుడు

నవతెలంగాణ-గార్ల



ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రానికి చెందిన కళాకారుడు ఎట్టి రాము దొర మేడే ఆకృతిలో ఉండే ప్రతిమను రాగి ఆకుపై గీసి తన అభిమానాన్ని చాటుకున్నాడు.పని గంటలు తగ్గించాలని చికాగో నగరం లో కార్మికులు చేసిన పోరాటాన్ని గుర్తుచేస్తూ ఆదివారం రాగి ఆకు పై కార్మికులు పిడికిలి బిగించిన ప్రతిమ, పురుషుడు,మహిళ కార్మికులు చేతితో పట్టుకున్న సుత్తి కొడవలి ఆకారం, మరో చేతిలో ఎర్ర జెండాను పట్టుకున్న ఆకతులు పలువురిని ఆకట్టుకున్నాయి. మేడే విశిష్ఠ తను అందంగా చిత్రికరించిన కళాకారుడు రాముకి పలువురు అభినందనలు తెలిపారు.

గణేష్ టౌన్ షిప్ ఆధ్వర్యంలో అభినందన సభ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో గణేష్ టౌన్షిప్ ఆధ్వర్యంలో ఆదివారం అభినందన సభ నిర్వహించారు.గ్రామపంచాయతీ ద్వారా గణేష్ టౌన్ షిప్ కాలనీకి మంచినీటి బోరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించారు.ఇటీవలే జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డు ఢిల్లీలో అందుకున్న సందర్భంగా అభినందన సభ నిర్వహించారు. సర్పంచ్ చిట్ల స్వరూపరాణిభూపాల్ రెడ్డి ,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు.కాలనీ వాసులు తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

కాలజ్ఞాని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి

నవతెలంగాణ-పెద్దవంగర

పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞాని అని పెద్దవంగర సర్పంచ్ వెనుకదాసు లక్ష్మీ రామచంద్రయ్య శర్మ అన్నారు. ఆదివారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం గౌరవ అధ్యక్షులు భద్రయ్య చారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు తంగళ్ళపల్లి మల్లికార్జున చారి పథకాన్ని ఆవిష్కరించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ గ్రామంలో నాల్లం సాయిలు మృతి చెందగా ఆదివారం ఏఎంసి డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు పది వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వల్లందాసు వెంకటేశ్వర్లు, నాయకులు మంద వెంకన్న,, ఏనూతుల మధు కుమార్, పట్టాపురం దేవేందర్, పడిదల పరమేశ్వరరావు, కన్నె లక్ష్మీనారాయణ కర్మిల రాజు, తక్కలపల్లి సంపత్ రావు, రైతు బంధు కోఆర్డినేటర్ వడ్లకొండ కరిమిళ్ళ శ్రీనివాసరావు కరిమిల్ల వేణు, పట్టాపురం ఎల్ల గౌడ్, పల్లె ప్రకాష్, మోడం రమేష్, మందాపురం బిక్షపతి ,రాజు, మచ్చర్ల వీరయ్య బండి, రాజు గౌడ్, పట్టాపురం అనిల్, మద్దెల రాజు, వల్లందాస్ కుమార్, మంద సాంబరాజు, వల్లందాస్ చిన్న ఏలియా, యాకయ్య దేవన్న, రవి, కుమార్, వెంకన్న, భాస్కర్, ఐలయ్య, ఎల్లయ్య, నాగరాజు, ప్రకాష్, ఇల్లందుల శేఖర్, వల్లందాస్ రాజు(అక్రమ్) తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు

నవతెలంగాణ-పర్వతగిరి



ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి అని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంగెం మండలంలోని లోహిత గ్రామంలో ఆదివారం పంట నష్టపోయిన రైతులను ఒదార్చారు.ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, సంగేం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పంటలు సాగు చేసిన రైతులు గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షాలకు పంటలు నష్టపోయారని అలాగే వరి కోతలు కోసి దాన్యం అమ్ముకునేందుకు సిద్ధంగా ఉన్న రైతులకు అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మొక్కజొన్న మరియు ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి,మిల్లర్లు ఎలాంటి కోతలు లేకుండా వరి ధాన్యమును దిగుమతి చేసుకోవాలని,తడిసి రంగు మారిన ధాన్యాన్ని మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు. తడిసిన మొక్కజొన్న,వరిధాన్యంను రైతుల కల్లాల వద్ద పరిశీలించారు. సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి మాట్లాడుతూ నెల రోజుల క్రితం కురిసిన వడగాళ్ల వానకు ఒక ఎకరానికి 60,000 రైతులు తీవ్రంగా నష్టపోయారు,అట్టి నష్టానికి ఎకరానికి 10000 చొప్పున వారం లోపు చెల్లించి ఇస్తానని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చి పరిశీలించి హామీ ఇచ్చి చెల్లించకపోవడం దూరదుష్టకరం ఇట్టి విషయం పై నష్ట పరిహారం చెలించేంతవరకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం రైతుల పక్షన నిలబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ సెల్ ఉపాధ్యక్షులు వీరటి తిరుపతి రెడ్డి,పరకాల పిసిసి కోఆర్డినేటర్ బొమ్మనపల్లి అశోక్‌రెడ్డి, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చ నాగరాజు, గవిచర్ల ఎంపీటీసీ గూడ సంపత్ రెడ్డి, లోహిత గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పబ్బోజు సత్యం, పిన్నింటి సంపంత్ రావు, దొమ్మటి జగన్నాధం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవం

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణంలోని శ్రీమాతా గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన మహెూత్సవ పూజా కార్యక్రమాలలో భాగంగా స్వామివారికి గణాధిపతి పూజ, పుణ్యాహవాచనం, పంచ బ్రహ్మ దేవతల ఆవాహనులతో వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి మహా వైభవోపేతంగా ఆదివారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా పాల్గున బహుళ త్రయోదశి మార్చ్ 19న మాలాధారణ మండల దీక్షలు ప్రారంభమై నేటితో ముగిసింది. కావున దీక్ష చేపట్టిన స్వాములు భక్తిశ్రద్ధలతో స్వామివారి ఇరుముడి కట్టుకొని బ్రహ్మంగారి మఠానికి వెళ్లారు. పూజా కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం అధ్యక్షులు, ఆలయ ఆస్థాన పురోహితులు బ్రహ్మశ్రీ ఇటికేల విశ్వప్రకాశాచార్యులు, ఆలయ అర్చకులు రామగిరి విక్రమ్ శర్మ, రాగి భాస్కరాచార్యులు, ఆలయ నిర్వహణ శాశ్వత నిధి కమిటీ అధ్యక్షులు కల్లూరు నాగేంద్రాచారి,తంగళ్ళపల్లి పూర్ణాచారి,అలుగోజు చంద్రశేఖరాచారి, బోగోజు సదానంద చారి, పబ్బోజు వెంకటాచారి, రాగి శ్రీనివాసాచారి, గజ్జల వెంకటేశ్వర్లు, చిట్టి మల్ల సోమయ్య, చెన్నోజు విజయ్ కుమార్, దేవరకొండ శ్రీనివాస్, పబ్బోజు కళాధరాచారి, గజ్జల శోభన్ బాబు, రుద్రోజు రవికాంత్, బోగోజు సురేష్, కొరివి యాదగిరి, కల్లూరు కుశాల్ పాల్గొన్నారు.

హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయండి

నవతెలంగాణ-పెద్దవంగర

తొర్రూరు డివిజన్ కేంద్రంలో నిర్వహించే హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలని మండల ప్రముఖులు వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, ఈదురు ఐలయ్యరంగు రాములు గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ శోభాయాత్ర ఆహ్వాన పోస్టర్‌ను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 14 హనుమాన్ శోభాయాత్ర మధ్యాహ్నం 3:30 గంటలకు పాటిమీద ఆంజనేయ స్వామి ఆలయం నుండి, దుబ్బ తండా ఆంజనేయ స్వామి ఆలయం మీదుగా, పాలకేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద శోభాయాత్రను ముగిస్తామన్నారు. ఈ శోభాయాత్రలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొంటారని తెలిపారు. హనుమాన్ శోభాయాత్రకు భక్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల కన్వీనర్ ఏదునూరి శ్రీనివాస్, బోనగిరి లింగమూర్తి, శోభా యాత్ర కన్వీనర్ కొల్పుల శంకర్, కో కన్వీనర్ గుజరాతి శివ కుమార్, శ్రీరాం వెంకటేశ్వర్లు, బొమ్మరబోయిన సుధాకర్, తలారి సోమయ్య, బోగోజు భద్రయ్య చారి, మల్లికార్జునచారి, సోమేశ్వరచారి, యాకయ్య పాల్గొన్నారు.

ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షునిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-దంతాలపల్లి

ముదిరాజులను కించపరిచి మాట్లాడిన ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు చిల్ల సహదేవ్ పై చర్యలు తీసుకోవాలనీ మెపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు చిల్ల నిరంజన్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోనీ కుమ్మరి కుంట్ల ముదిరాజులు కుమ్మరి కుంట్ల పెద్ద చెరువు ను ప్రభుత్వం మత్స్యకారుల అభివద్ధికై ఉచిత చేప పిల్లలు పోసి అభివృద్ధి చెందాలని పథకాలు పెట్టి ప్రోత్సహిస్తుంటే ముదిరాజ్ మహాసభ మహబూబాద్ జిల్లా అధ్యక్షులు చిల్ల సహదేవ్ అనుచరులకు రూ 50 రూపాయలకే కేజీ చొప్పున చెరువులను లీజులకు ఇప్పించి ముదిరాజ్ కులస్తుల అభివద్ధికి అడ్డుపడుతున్నారని శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా ముదిరాజ్ ముఖ్యులు, కుమ్మరికుంట్ల, కులస్తులతో చెరువు దళారులకు లీజుకు ఇచ్చిన విషయంలో మాట్లాడుతుండగా జోక్యం చేసుకున్న సహదేవ్ మాట్లాడుతూ నా ఇష్టం వచ్చినట్టు దళారులకే చేపల చెరువులను ఇప్పిస్తానని మీరు ఏం పీక్కుంటారో పీక్కోనీ పొండి అని దౌర్జన్యంగా వందల మంది ముందు మాట్లాడడం దారుణమని, సహదేవ్‌పై ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చర్యలు తీసుకోవాలని, ముదిరాజులకు సహదేవ్ క్షమాపణ చెప్పాలని మెపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు చిల్ల నిరంజన్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పేరబోయిన మంగమ్మ, చిల్ల సోమక్క,పాక ధర్మయ్య, పోల్దాసు యాకయ్య, చిల్ల రామకృష్ణ, చిల్ల బాలరాజు, బత్తిని భరత్, చిల్ల హరికృష్ణ, యాకయ్య, పాల్గొన్నారు.

ప్రధాని 'మన్ కీ బాత్' వీక్షించిన బీజేపీ శ్రేణులు

నవతెలంగాణ-పెద్దవంగర



ప్రధానమంత్రి 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ ఆదివారం జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. అలాగే దేశంలో ఉన్నటువంటి విశ్వవిద్యాలయాల గురించి వివరించారు. డిజిటల్ ఇండియాలో ద్దేశం సాధిస్తున్న ప్రగతిని వివరించారని, మహబూబాబాద్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ తెలిపారు. 'మన్ కీ బాత్' వీక్షించిన వారిలో బీజేప మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ యాదవ్, తొర్రూరు కౌన్సిలర్ శంకర్, సాయిని రవి తదితరులు ఉన్నారు.